




# విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 08-05-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 230 పేజీలు : 8 వెల : 1 రూపాయి







## క్షీణ దశలో ఉన్న రాష్ట్రాలను

# కేంద్రం ఆదుకోవాలి

- రాష్ట్రాలను శిక్షించేలా కేంద్రం చర్యలు
- 15వ ఆర్థిక సంఘం విధానాలను తూర్పారపట్టిన రాష్ట్రాలు
- పేదరిక నిర్మూలనే ధ్యేయం
- కీలకోపన్యాసం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



అమరావతి: అభివృద్ధి చెందుతోన్న రాష్ట్రాలను శిక్షించేలా కేంద్రం చర్యలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పదిహేనో ఆర్థిక సంఘం టర్మ్ ఆఫ్ రిఫరెన్సును వ్యతిరేకిస్తూ అమరావతి సచివాలయం వేదికగా జరుగుతున్న 11 రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో చంద్రబాబు కీలకోపన్యాసం చేశారు. జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలు ఇప్పుడు ఇబ్బంది పడే పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా కేంద్ర నిధుల కేటాయింపు జరపడం సరికాదని స్పష్టంచేశారు.

కేంద్రం సమాఖ్య స్ఫూర్తిని గౌరవించాలని.. కష్టపడుతున్న వారినే శిక్షించేలా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయంలోనూ అదే జరుగుతోందని అన్నారు.
కేంద్రం నిధులూ ఇవ్వకపోవడం. రాష్ట్రాలు అప్పులు తీసుకునేందుకు వెసులుబాటు కల్పించకపోవడాన్ని చంద్రబాబు తీవ్రంగా తప్పుపట్టారు.

15వ ఆర్థిక సంఘం విధి విధానాలను మార్చాల్సిందిగా కోరుతూ రాష్ట్రపతిని కలుద్దామని ఆయన వివిధ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు.

జనాభా నియంత్రణలో కేరళ అందరికన్నా ముందుందని.. గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోనూ జనాభా నియంత్రణకు ప్రాధాన్యత ఇచ్చామని గుర్తుచేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం నిధుల కేటాయింపు చేస్తామంటే పురోగమనంలో వున్న రాష్ట్రాలు నష్టపోతాయని స్పష్టం చేశారు. అంతిమంగా పేదరిక నిర్మూలనే తమ ధ్యేయమని, ఇందుకు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

### రాష్ట్రాలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కోల్పోతున్నాయి
### ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు



పదిహేనవ ఆర్థిక సంఘం విధివిధానాల ప్రకారం రాష్ట్రాలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కోల్పోతున్నాయని ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అభిప్రాయపడ్డారు. కేవలం యుద్ధ సమయంలో మాత్రమే ఇలాంటి విధానాన్ని

తరువాయి 2లో

## రోజాకు మతి భ్రమించింది: అనిత



విజయవాడ: దాచేపల్లి ఘటనకు సంబంధించి ప్రభుత్వాన్ని విమర్శించడమే వైసీపీ ఎమ్మెల్యే రోజా పనిగా పెట్టుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే అనిత అన్నారు. చంద్రబాబు కఠిన నిర్ణయాల వల్లే రాష్ట్రంలో క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. ఇటువంటి ఘటనలను మానవీయ కోణంలో చూడాలే తప్ప.. రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు.

రోజా చేసిన విమర్శలపై అనిత మండిపడ్డారు. రోజాకు మతిభ్రమించిందని, అందువల్లే ఇష్టవచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆమె విమర్శించారు. సామాజిక బాధ్యతగా ఆడపిల్లలు రక్షణ కోసం సీఎం ర్యాలీలో పాల్గొంటారని ఆమె చెప్పారు.

## మోదీ, అమిత్‌షాలకు లీగల్ నోటీసులు

బెంగళూరు: భారత ప్రధాని నరేంద్రమోదీ, భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాలకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య లీగల్ నోటీసులు పంపారు. తనపై అవినీతి ఆరోపణలు చేసినందుకు పరువు నష్టం దావా ఎందుకు వేయకూడదో తెలపాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సిద్ధరామయ్య తీవ్ర స్థాయి ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప తనతో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు.

అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీ కూడా ఈ బహిరంగ చర్చలో పాల్గొనవచ్చని సూచించారు. కావాలంటే వాళ్లు పేపర్ చూసుకొని చర్చలో మాట్లావచ్చని తాను ఏ పేపర్ లేకుండా మాట్లాడతానని అన్నారు.

## రైల్వేజోన్ కోసం
## త్యాగాలకైనా సిద్ధ పడతా: గంటా



విశాఖ సిటీ: విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ సాధనే ధ్యేయంగా ఉమ్మడి పోరుకు రంగం సిద్ధమైంది. ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా పోరాటం ఉద్ధృతం కానుంది. విశాఖలో జరిగిన ఐకాస సమావేశంలో ఉద్యమానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో రైల్వే జోన్ విశాఖలోనే ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం అన్న మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ విషయంలో ఎలాంటి అపోహలు అవసరం

తరువాయి 2లో

## బ్యాంకుల మీద నమ్మకం పోతోంది!

- పదునెక్కుతున్న కర్ణాటక ప్రచార విమర్శనాస్త్రాలు
- మాజీ ప్రధానిమన్మోహన్‌సింగ్



బెంగళూరు: కర్ణాటక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ అధికార, విపక్ష పార్టీల విమర్శనాస్త్రాలు పదును తేలుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కేంద్ర ప్రభుత్వం మీద తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అత్యంత

తరువాయి 2లో

## బాలికలపై అత్యాచారులు, లైంగిక వేధింపులకు పాల్పడితే

# తీవ్రమైన శిక్షలు

### రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: ఆడపిల్లలు, మహిళలపై అత్యాచారాలు, లైంగిక వైధింపులకు పాల్పడడం తీవ్రమైన నేరమని, వారు కఠిన శిక్షలకు అర్హులని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలియజేసారు. సోమవారం ఉదయం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలు, విలువలు మంచి చెడుల గురించి వివరించి చెప్పే పద్దతి ఉండేదని, దాచేపల్లి ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చలించిపోయారని అన్నారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కారాదని అన్నారు. విద్యా సంస్థలలో విద్యతోపాటుగా విలువలు, సంస్కృతి తప్పని సరిగా విద్యార్థులకు నేర్పించాలన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవగాహన కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, మెప్మా, ప్రభుత్వ ప్రభుత్వేతర

తరువాయి 2లో




# జిల్లా కలెక్టర్‌గా జవహార్‌లాల్

## జేసీగా వెంకటరమణారెడ్డి


కలెక్టర్ జవహర్‌లాల్

విజయనగరం : జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్‌కు బదిలీ అయింది. ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ, వైస్ ఛైర్మన్‌గా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో ఎం. హరిజవహార్‌లాల్ నియమితులయ్యారు. జవహార్ వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్‌గా పనిచేస్తూ ఇక్కడ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఈయన 2005 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందినవారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ నుంచి ఎంబీబీఎస్ పూర్తిచేసి నల్గొండలో కొంతకాలం పాటు వైద్యునిగా సేవలందించారు. అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్య పూర్తిచేశారు. ఇండియన్ రెవెన్యూ సర్వీస్‌కి ఎంపికై ఇటువైపు వచ్చారు. ఆయనకు వ్యవసాయం, రెవెన్యూ, ఈ-ఆఫీస్ విభాగాలపై మంచి పట్టుంది. పాలనలో సాంకేతికతను వినియోగించడంలో బాగా ప్రాధాన్యమిస్తారనే పేరొంది. ప్రభుత్వ పథకాల్ని గ్రామస్థాయిలోకి తీసుకెళ్లడంతో పాటు వాటిని పర్యవేక్షించడానికి శ్రద్ధ కనబరుస్తారని, క్షేత్రస్థాయి పర్యటనలు ఎక్కువగా సాగిస్తారని ఆయనకు సన్నిహితులైన అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయన కర్ణాటకలోని దేవనిగిరి అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడిగా ఉన్నారు. 12వ తేదీన పోలింగ్, 15న లెక్కింపు పూర్తయిన తర్వాత 16కు విజయనగరం చేరుకొని 17న విధుల్లో చేరతానని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది.

**జేసీగా వెంకటరమణారెడ్డి**

జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్న శ్రీకేష్ లఠ్కర్ బదిలీపై వెళ్లిపోయిన తరువాత ఖాళీగా ఉన్న సంయుక్త కలెక్టరు పోస్టులో కె.వెంకటరమణారెడ్డిని ప్రభుత్వం నియమించింది. 2013 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఈయన భూపరిపాలన విభాగం ప్రధాన కమిషనర్ కార్యాలయంలో సహాయ కార్యదర్శిగా పని చేస్తున్నారు.

ఆయన ఈ నెల 9 తీతర్వాత జిల్లాకు రానున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది.


వెంకటరమణారెడ్డి

# వైకాపా జెండా...కార్యకర్తలకు అండా..దండా...ఎమ్మెల్సీ కోలగట్ల

విజయనగరం: కార్యకర్తలకు అండగా నిబడి వారి ఉన్నతి కోసం కష్టపడేది ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. పట్టణంలో తెలుగుదేధవ పార్టీకి చెందిన 50 కుటుంబాలు వైఎస్ఆర్ పార్టీలో చేరారు. వారిని తన స్వగృహంలో సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ కార్యకర్తల కష్టం, అవసరాలు తనవిగా భావించే స్వభావం వైఎస్ఆర్ పార్టీకి ఉందని తెలిపారు. ఒకప్పుడు పార్టీని వీడి తెలుగుదేశంలో చేరిన మీ అందరికి ఆ పార్టీ నేతల తీరుతెన్నులువారి వైఖరి బోధపడే వుంటుందని అన్నారు. మీకు, నాకు విడదీయరాని బంధం ఉందని అందుకే ఇలా మరలా కలిసామని తెలిపారు. తన కొడుకుని ముఖ్యమంత్రిని చేద్దామని చంద్రబాబు నాయుడు లాలూచీ రాజకీయాలు నడిపారని విమర్శించారు. ప్రజాభిమానంతో జగన్ ముందుకు అడుగువేస్తున్నారని, నానున్న ఎన్నికల్లో వైఆపాను గెలలిపించి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసే యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు పిళ్ళా విజయకుమార్, పార్టీ మండలాధ్యధులు నడిపేన శ్రీను. పట్టణ అధ్యక్షులు ఆశపు వేణు, యువజన సంఘం అధ్యక్షులు అల్లుచాణుక్య, కౌన్సిలర్ ఎస్.వి.వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠనారాయణునికి పంచామృతాభిషేకాలు

ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనారాయణునికి పంచామృతాభిషేకాలు గావించారు.

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ అర్చకులు హర్ష, అనిల్‌లు వైకుంఠనారాయణునికి స్నపనము, అర్చన, పంచామృతాభిషేకాలు చేసారు. ఈ ఉత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, ఆలయం పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, ఎం వి రమణ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమాజచైతన్యంతోనే ఆడబిడ్డలకు రక్షణ : ఎస్‌పి



విజయనగరం : సమాజంలో ప్రజలు చైతన్యమైతేనే ఆడబిడ్డలకు రక్షణ కలుగుతుందని జిల్లా ఎస్‌పి పాలరాజు స్పష్టం చేశారు. 'ఆడబిడ్డ రక్షణకు కదులుదాం' అనే నినాదంతో రాష్ట్రప్రభుత్వం పిలుపుమేరకు సోమవారం స్థానిక కోట కూడలి నుండి బాలాజీ జంక్షన్ వరకు విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన ఎస్‌పి పాలరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు చైతన్యం చేయాలని, ముఖ్యంగా బాలురను జాగరూకతతో పెంచాలని సూచించారు. ఆడపిల్లలను ఎడిపించినా, సెక్సువల్ దృష్టితో చూసినా 'అభయ' చట్టం కింద కఠినంగా శిక్షించేందుకు అవకాశముందన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు తమ మగపిల్లలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. ఈ చట్టం కింద రాష్ట్రంలో ఈ ఏడాదిలోనే 16శిక్షలు పడ్డాయని, అవన్నీ పదేళ్లకు మించి జైలుశిక్ష పడినవేనని తెలిపారు. అత్యాచారానికి పాల్పడిన వ్యక్తులకు ఆరునెలల్లోనే శిక్ష పడేటట్లు చర్యలు చేపడుతున్నామని, రౌడీషీట్ కూడా ప్రారంభిస్తామని తెలిపారు. అందువల్ల ఏ ఒక్కరూ ఆడపిల్లలను ఏడిపించడం, అత్యాచారప్రయత్నాలు చేయడం తదితర సంఘటనలకు పాల్పడవద్దాన్నారు.కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, మెప్మా, అంగన్వాడీ, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాయి సత్సంగ సేవాసంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక, సేవా సంస్థ సాయి సత్సంగ సేవాసంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆదివారం ఉదయం మజ్జిగను పంపిణీ చేసారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఏటా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని సంఘం వ్యవస్థాపకులు ఉపద్రష్ట వరప్రసాద్ అన్నారు. తమ సంఘం ద్వారా భక్తులకోసం సత్సంగాలు చేస్తున్నామని, అన్నదానం, పేదలకు ఉచిత వైద్య సౌకర్యం, పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అరిశెట్టి నాగేశ్వరరావు, కంచర్ల గౌరీశంకర్, డాక్టర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కలక్టర్‌కు గుర్తింపు ఉన్న స్థానం కల్పించాలి



విజయనగరం: అలుపెరుగని పరిపాలనతో ఉత్తమ కలక్టర్‌గా అవార్డుతీసుకున్న జిల్లా కలక్టర్‌కు ఆక్మికంగా బదిలీ చేసి ప్రజలతో సంబంధలేని పోస్టుకువేయటం తగదని లోక్‌సత్తా పార్టీరాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ఆరోపించారు. జిల్లాలో ఒరిస్సాతో ఉన్న వివాదాస్పద కొఠియా గ్రామాల్లో పర్యటించి ఎనలేని కృషి చేసిన కలక్టర్‌కుగుర్తింపు ఉన్న స్థానం కల్పించాలని ఆయన కోరారు. ఇదిలావుండగా సోమవారం ఆయనరైతుబజార్లను పరిశీలించారు. రోడ్ల వెడల్పు పేరుతోరైతుబజార్ల ముందు ఉన్న స్థలాలను పాలకులు తొలగించాలని చూస్తున్నారని ఇది తగదని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. స్థానిక రైతు బజార్లను పరిశీలించి అక్కడ చిరువ్యాపారస్థులతోమాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్లతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈపర్యటనలో శ్రీను, రమణ, నాగభూషణం తదితర నాయకులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ సేవలో పుదుచ్చేరి సీఎం

విజయవాడ: పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణ స్వామి సోమవారం ఉదయం విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన ఆయన అమ్మవారి మూలవిరాట్టును దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలను అనుసరించి ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు.. అమ్మవారి ఆశీర్వచనాలు అందించారు.

# మహిళలకు భరోసానిద్దాం.. నయవంచకుల భరతం పడదాం




గాజువాక: మహిళలకు అన్నివిధాలుగా రక్షణకల్పించాలని, మహిళలపై దాడిచేస్తున్న నయవంచకుల భరతం పట్టేందుకు మనమందరం బాధ్యతగా వ్యవహరించాలని గాజువాక తెదేపా ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం గాజువాక సౌత్‌సబ్‌డివిజన్ పోలీస్ స్టేషన్ ఏసీపి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో న్యూపోర్టు, దువ్వాడ గాజువాక పోలీస్‌స్టేషన్ పరిధిలోని సిఐల సమక్షంలో అవగాహన సదస్సులు, ర్యాలీలను నిర్వహించారు. ఈ ర్యాలీలో బారీఎత్తు వివిధపాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో మహిళలపై అత్యాచారాలను అరికట్టాలంటూ నినాదాలను చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలపట్ల మానవమృగాలు చేస్తున్న అకృత్యాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహిళలకు రక్షణగా అనేక చట్టాలు ఉన్నా వాటి అమలు కఠినతరం చేయాలని అన్నారు. మనఅమ్మ, అక్క, చెల్లి, భార్యలు, కూమార్తెలులాగే ఇతర మహిళలపట్ల గౌరవం ఉండాలని అన్నారు. మహిళలపై చేస్తున్న అసాంఘిక కార్యకలాపాలపై చట్టం తమపని చేస్తున్న కామాంధులు బయపడడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. మహిళలపై ఎటువంటి అనాగరిక చర్యలు పాల్పడిన వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదులు చేయాలి అన్నారు. మహిళలకు ప్రభుత్వం ఎప్పూడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక సి.ఐ కోరాడరామారావు, చైతన్య, జీవీయంసీ, రెవెన్యూ, ఆరోగ్యశాఖ, వైద్యశాఖతదితర శాఖలకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**పెదగంట్యాడ...........** స్టీల్ ప్లాంట్, దువ్వాడ, న్యూపోర్టు పోలీస్ స్టేషన్ ఆద్వర్యంలో కూడా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘుత్యాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలను నిర్వహించారు. అవగాహనర్యాలీలను నిర్వహించారు. ఈ ర్యాలీలో న్యూపోర్టు సి.ఐ.సోమశేఖర్, స్టీల్‌ప్లాంట్ సి.ఐ. కె.సత్యన్నారాయణ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## క్షీణ దశలో ఉన్న రాష్ట్రాలనుకేంద్రం ఆదుకోవాలి

అమలు చేయాల్సి ఉండగా కేంద్రం ఇందుకు విరుద్ధంగా సాధారణ పరిస్థితుల్లోనూ సమాఖ్య వ్యవస్థ స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని అసంతృప్తి వ్యక్తంచేశారు. కేంద్ర రాష్ట్ర సంబంధాలు ఎలా ఉండాలో సర్కారియా కమిషన్ స్పష్టంగా పేర్కొందని యనమల అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయడానికి చంద్రబాబు కృషి చేస్తున్నారని పశ్చిమబంగ్లా ఆర్థిక మంత్రి అమిత్ మిత్ర అన్నారు. గ్రీన్ ఫీల్డ్ రాజధాని ఏర్పాటు చేయడాన్ని చంద్రబాబు ఛాలెంజ్‌గా తీసుకున్నారని.. ఐటీ రంగంలో చంద్రబాబు ఎటువంటి కృషి చేశారో అందరికీ తెలుసునన్నారు.

సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించేలా కేంద్రం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 15వ ఆర్థిక సంఘం ద్వారానే కాదు.. వివిధ రూపాల్లో సమాఖ్య స్ఫూర్తిని దెబ్బ తీసేలా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు. ప్రజాకర్షక పథకాలకు నిధుల కోత పెట్టేలా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు. 15వ ఆర్థిక సంఘం విధి విధానాల విషయంలో కేంద్రం వ్యవహరిస్తోన్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. రాష్ట్రపతి దగ్గరకు వెళ్లాల్సి ఉందని అమిత్ మిత్ర అన్నారు.

పంజాబ్ రాష్ట్రానికి కేంద్రం నుంచి కేవలం 29 శాతం నిధులు మాత్రమే వస్తున్నాయని.. కొన్ని రాష్ట్రాలకు కేంద్రం వాటా ఎక్కువగా వెళ్తోందని పంజాబ్ ఆర్థిక మంత్రి మన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. సమాఖ్య స్ఫూర్తిగా విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు.

కేరళలో నిర్వహించిన తొలి సమావేశానికి నాలుగు రాష్ట్రాలు మద్దతే లభించిందని.. ఈ సమావేశానికి మద్దతిచ్చే రాష్ట్రాల సంఖ్య పెరిగిందని కేరళ మంత్రి థామస్ ఐసాక్ అన్నారు. 15వ ఆర్థిక సంఘం విధి విధానాలను వ్యతిరేకించే రాష్ట్రాల సంఖ్య భవిష్యత్తులో పదికి పెరుగుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఎఫ్ఆర్బీఎంను 1.7 శాతానికి కుదించే ఆలోచనలో కేంద్రం ఉందన్నారు. రెవెన్యూ డివల్యూషన్‌ను 2011 జనాభా లెక్కల ప్రకారం చేస్తామంటే కొన్ని రాష్ట్రాలకు ఇబ్బందేనని థామస్ ఐసాక్ అన్నారు.

15వ ఆర్థిక సంఘం విధి విధానాలు మార్చాల్సిందేనని పుదుచ్చేరి సీఎం నారాయణస్వామి అన్నారు. దీనివల్ల రాష్ట్రాలకు తీరని నష్టం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఇబ్బందులు కలిగించేలా విధి విధానాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఎక్సైజ్, కమర్షియల్ టాక్సులే పుదుచ్చేరికి ప్రధాన ఆదాయమని.. కానీ వీటిని భర్తీ చేయడానికి కేంద్రం అంగీకరించడం లేదన్నారు.

చిన్న రాష్ట్రాలకు.. కేంద్ర పాలిత ప్రాంతాలకు 15వ ఆర్థిక సంఘం విధి విధానాలు ఇబ్బందికరంగా ఉన్నాయని దిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అన్నారు. కేరళలో జరిగిన ఆర్థిక మంత్రుల సదస్సులో తీసుకున్న నిర్ణయాలకు తమ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

## రైల్వేజోన్ కోసం త్యాగాలకైనా సిద్ధ పడతా: గంటా

లేదని స్పష్టం చేశారు. భాజపా రైల్వే జోన్ విషయంలో మోసం చేసిందనే అభిప్రాయంతోనే ఈ సమావేశానికి వారికి ఆహ్వానం పంపించలేదని చెప్పారు. మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు ఐకాస సమావేశంలో పాల్గొనడం.. రానున్న రోజుల్లో ఉమ్మడి పోరాటం ఏ స్థాయిలో ఉంటుందనే దానికి సంకేతంగా ఆయన అభిప్రాయపడ్డారు. రైల్వే జోన్ సాధన పోరాటంలో ఏ స్థాయి త్యాగానికైనా తొలి వరుసలో ఉంటానని మంత్రి సమావేశంలో వెల్లడించారు. భారతీయ జనతాపార్టీ మినహా అన్ని రాజకీయ పార్టీలు సమావేశానికి మద్దతు పలికాయి.

దారుణంగా ఉన్నాయని, దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా కుట్రపూరిత సిద్ధాంతాలను అమలు చేస్తోందని ధ్వజమెత్తారు. బెంగళూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లా

## బ్యాంకుల మీద నమ్మకం పోతోంది!

డుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అధిక మొత్తాల్లో పన్నులు విధించి ప్రజల మీద మోయలేని భారం మోపుతున్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో దేశం మంచి వృద్ధి రేటుతో దూసుకెళ్లింది. కానీ, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనుసరిస్తోన్న ఘోరమైన ఆర్థిక విధానాల వల్ల అది సగానికి పడిపోయింది. పెరిగిపోతున్న బ్యాంకింగ్ నేరాలు ఆ రంగం మీద ప్రజలకు నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోంది అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

సోమవారం ప్రధాని మోదీ నమో ద్వారా కర్ణాటక భాజపా యువమోర్చా కార్యకర్తలతో సంభాషించారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కూడా ఘర్షణను అంగీకరించదని ఆ సందర్భంగా వారికి వెల్లడించారు. మన హక్కుల కోసం ఇతరులతో వాదించాలి కానీ ఎట్టిపరిస్థితుల్లో కూడా సహనం కోల్పోకూడదని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా జాతీయ అధ్యక్షుడు కర్ణాటకలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.

పెరిగిన పెట్రోలు ధరలు కట్టడి చేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించేందుకు జన్ ఆశీర్వాద్ యాత్ర పేరిట రాహుల్ తొమ్మిదో సారి కర్ణాటకలో సమావేశం నిర్వహించనున్నారు.

## బాలికలపై అత్యాచారులు, లైంగిక వేధింపులకు పాల్పడితే తీవ్రమైన శిక్షలు



సంస్థలు తరచూ నిర్వహించాలన్నారు. తదుపరి మానవ వనరుల శాఖ మంత్రి అందరిచేత ఆడబిడ్డకు రక్షణగా కదులుదాం అనే ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకష్ణబాబు, అదనపు సీపీ నాగేంద్ర కుమార్, ఎస్‌పి (రూరల్) రాహుల్‌దేవ్ శర్మ, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి. సృజన, వుడా వైస్ చైర్మన్ బసంతకుమార్, జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి, పలువురు జిల్లా అధికారులు, విద్యార్దినులు పాల్గొన్నారు.

## కోలార్‌లో రాహుల్‌గాంధీ సైకిల్‌పై ఎన్నికల ప్రచారం

*పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా సైకిల్‌షో*

కోలార్: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సోమవారం కర్ణాటకలోని కోలార్‌లో పర్యటించారు. దేశంలో రోజురోజుకీ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా రాహుల్ సైకిల్ తొక్కి తన నిరసన వ్యక్తం చేశారు.

తొలుత కోలార్‌లో నిర్వహించిన రోడ్‌షోలో రాహుల్ పాల్గొన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బస్సులో రాహుల్ ప్రయాణించారు. ఆ తర్వాత చమురు ధరల పెంపునకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలో ఎద్దుల బండి ఎక్కి కొద్ది దూరం ప్రయాణం చేశారు. అనంతరం సైకిల్ తొక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు.

మొబైల్ ఫోన్‌లో మూడు మోడ్స్ ఉంటాయి. వర్క్ మోడ్, స్పీకర్ మోడ్, ఎయిరోప్లేన్ మోడ్. ప్రధాని మోదీ కేవలం స్పీకర్ మోడ్, ఎయిర్‌ప్లేన్ మోడ్‌లు మాత్రమే ఉపయోగిస్తారు. వర్క్ మోడ్‌ను ఎప్పటికీ ఉపయోగించరు అంటూ రాహుల్ చమత్కరించారు. అంతకుముందు ట్విటర్‌లోనూ రాహుల్ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పెట్రోల్ ధరలను ప్రభుత్వం నియంత్రించలేకపోతోందని, దీని వల్ల సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.

కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్, భాజపాలు తమ ప్రచారాలను ముమ్మరం చేశాయి. వీలు చిక్కినప్పుడల్లా పరస్పరం మాటల దాడికి దిగుతూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రంలో మే 12న ఎన్నికలు జరగనున్నాయి. మే 15న ఫలితాలు వెలువడుతాయి.

## రూ. 17 కోట్లతో కొత్తరోడ్డు చెత్త తరలింపు

# కేంద్రం ఆధునీకరణ

- సింగపూర్ సాకేతికతతో క్లోజ్‌డ్ కేంద్రంగా నిర్మాణం
- దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నంః రూ. 17 కోట్లతో కొత్త రోడ్డు చెత్త తరలింపు కేంద్రాన్ని ఆధునీకరిస్తున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రకటించారు. సింగపూర్ సాంకేతికతతో క్లోజ్‌డ్ కేంద్రంగా నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ సాంకేతిక కారణంగా కేంద్రంలోనుంచి కొద్దిగానైనా దుర్వాసన బయటకు రాదని వివరించారు. దుర్గంధం కారణంగా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్పందించి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సాంకేతిక కారణంగా కేంద్రం నుంచి కొద్దిగానైనా దుర్వాసన రాదని గణేష్ కుమార్ ప్రకటించారు. సింగపూర్ సాంకేతికతతో క్లోజ్‌డ్ కేంద్రంగా దీనిని నిర్మించనున్నట్లు వెల్లడించారు. వీధులలో చెత్త పేరుకుపోకుండా వెంటనే తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయమై జీవిఎంసి కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. అన్ని జోన్ల చెత్తను ఇక్కడకు తీసుకురావడం కాకుండా కేవలం ఏ జోన్ చెత్తను ఆ జోన్‌కే పరిమితం చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. మిగిలిన జోన్ల చెత్తను అటునుంచి అటే డంపింగ్ యార్డుకు తరలిస్తే బాగుంటుందని వివరించారు. ఇటీవల కురిసిన వర్షాల వలన స్థానికులు కొంత ఇబ్బంది పడిన మాట వాస్తవమేనని అన్నారు. మురుగు కాల్వలు, గెడ్డలలో పాలిథిన్ వ్యర్థాలు వేయడం వలన నీరు వెళ్ళక అడ్డుపడి చెత్తపేరుకుపోవడానికి కొంత కారణమై ఉంటుందని అన్నారు. దీనితో దుర్గంధం వెదజల్లి స్థానికులు రోగాన బారిన పడే ప్రమాదముందని భావించారు. కావున, పాలిథిన్ కవర్లు మురుగు కాల్వలలో దయచేసి పారవేయవద్దని వివరించారు. ఈ పర్యటనలో బుచ్చారామిరెడ్డి, వాసుపల్లి దానేష్, కొల్లి సింహాచలం, చినరెహమాన్, పిల్లి రమణ, హనీఫ్, బాబ్జి, మైలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కె.బీచ్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే సాంస్కృతిక సంబరాలు



విశాఖ సిటీః సిఐటియు గ్రేటర్ విశాఖనగర కమిటీ ఆధ్వర్యంలో మేడే సాంస్కృతిక సంబరాలు ఈరోజు విశాఖపట్నం ఆర్.కె.బీచ్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు సాంస్కృతిక సంబరాలను ప్రారంభిస్తూ ప్రసంగించారు. ప్రపంచ కార్మికదినోత్సవం మేడే వారోత్సవాలు సందర్భంగా కార్మికులు, వారి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

131 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎర్రజెండా అమెరికా చికాగో నగరంలో కార్మికుల పోరాట తర్పణంతో తడిచిన జెండా ఇది. ఈ జెండా క్రింద ఈరోజు దేశంలోను, ప్రపంచంలోను కోట్లాదిమంది కార్మికులు తమ హక్కులకోసం పోరాడి సాధించుకుంటున్నారు. ఈరోజు ప్రపంచంలో 135 దేశాల్లో ఎర్రజెండా ఎగురుతునే వుంది. ఈ విధంగా ఎగిరే జెండా ఎఒక్కపార్టీకి లేదని సగర్వంగా చెప్పగలం. దీనికి కారణం ఈరోజు పాలకులు అవలంభిస్తున్నటువంటి నయాఉదారవాదవిధానాలు, సంస్కరణలు ప్రజలను, కార్మికవర్గాన్ని, రైతులు, కష్టజీవులు, బడుగు బలహీన వర్గాలను దోపిడి చేస్తున్నాయి. ఈ వర్గాలకు అనుకూలంగా పోరాటాలు చేస్తున్నది ఎర్రజెండా ఒక్కటే. కేంద్రంలోను, రాష్ట్రంలోను బిజెపి, కాంగ్రెస్, తెలుగుదేశం ఎవరున్నా కార్మికవర్గానికి దోపిడీ చేసినవే. కార్మిక చట్టాలపైనా, కార్మికహక్కులపైనా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ధ్వసంచేసే విధానాలను ఈ పాలకులు అవలంభిస్తున్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నది సిఐటియు, ఎర్రజెండా. తాత్కాలికంగా ప్రజలు పెట్టుబడిదారి ప్రభుత్వాలను అధికారంలోకి తీసుకొస్తున్నప్పటికీ అంతిమంగా ఎర్రజెండాయే ప్రజలకు మార్గమన్నారు.

మహారాష్ట్రలో 50వేలమంది రైతులుచేసిన పోరాటం ఎర్రజెండాయే నాయకత్వం వహించింది. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ పోరాటంగాని, డిసిఐ పోరాటంగాని, రక్షణరంగ, రాష్ట్రప్రభుత్వం ఉద్యోగుల పోరాటంగాని, మున్సిపల్ కార్మికులు, మహిళాపోరాటాలు, సంఘటితరంగ, అసంఘటితరంగ పోరాటాలు ఎర్రజెండా నీడలోనే జరుగుతున్నాయి. ఈరోజు దేశం వ్యాప్తంగా కార్మికులకు, కర్షకులకు ఎర్రజెండా అండగా నిలబడుతుంది. ఎర్రజెండా అజేయమన్నారు.

ఈ సభలో సిఐటియు నగర ప్రధానకార్యదర్శి ఎం.జగ్గునాయుడు అధ్యక్షత వహించారు. నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, కార్యదర్శి పి.మణి, సిఐటియు సీనియర్ నాయకులు వి.ఎస్.పద్మనాభరాజు, నాయకులు పి.వెంకటరెడ్డి తదితరులు ప్రసంగించారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి. వందలాది మంది ప్రజలు తిలకించారు.

## సంఘీభావ యాత్రలో విజయ సాయి రెడ్డిని కలసిన ముస్లిం సోదరులు



కంచరపాలెంః ఇటివలే వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై .ఎస్ . జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు మద్దతుగా ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ ఆ పార్టీ నాయకులు రాజ్యసభ ఎం.పి విజయసాయి రెడ్డి చేపట్టిన సంఘీభావ యాత్ర జీవీఎంసీ 40వ వార్డు పరిధి మర్రిపాలెం ప్రధాన రహదారి వద్దకు చేరుకుంది. ఈమేరకు వైకాపా నగర ప్రచార కమిటి అద్యక్షులు బర్కత్ అలీ, షేక్ బాబ్జి, కే.వి.బాబా నేతృత్వంలో మర్రిపాలెం బి.అర్ .టి.ఎస్ రహదారి విస్తరణలో కోల్పోయిన ఈద్ -గా ముస్లిం ప్రార్ధన స్థలం విషయంలో తమకు న్యాయం జరిగేవిధంగా కృషి చేయాలని కోరుతూ పరిసర ప్రాంత ముస్లిం సోదరులు అయనను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈవిషయమై గతంలో మంత్రి అయన్నపాత్రుడు హమీ ఇచ్చారని ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి ప్రయోజనం చేకూరలేదని ఆయనకు వివరించారు . స్పందించిన ఆయన ముస్లింలకు ఈద్ -గా స్థలం వచ్చేవిధంగా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కారా దిశగా కృషిచేస్తానని హమీ ఇచ్చారు. అంతకుముందు మర్రిపాలెం చేరుకున్న ఆయనకు వైకాపా ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్తలు సత్తి రామకృష్ణ రెడ్డి, సనపల చంద్ర మౌళి, పసుపులేటి ఉషా కిరణ్ హారతి పడుతు ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట వైకాపా ముఖ్య నాయకులు కరుణ కర్ రెడ్డి, చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి, తిప్పల నాగిరెడ్డి, మళ్ల విజయ ప్రసాద్, గుడివాడ అమర్ నాథ్, తైనాల విజయ కుమార్ తదితరులు ఉన్నారు.

## మతబోధకుల మాటల్లో వెల్లివిరిసిన సామరస్యం




విశాఖపట్నంః విశాఖ నగరంలోని కళాభారతి ఆడిటోరియంలో మత సామరస్యం - ప్రపంచ శాంతి అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో స్థానిక రామకృష్ణ మఠానికి ప్రధాన నిర్వాహకులైన స్వామి ఆత్మ విద్యానంద, మహ్మదీయ గురువు షేక్ మక్బూల్, బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం ప్రతినిధి సోదరి శివలీల, విశాఖపట్నం గురుద్వార అధ్యక్షులు కల్నల్ ఆనంద్, ప్రఖ్యాత బౌద్ధమత గ్రంథకర్త, పరిశోధకులు డి. నటరాజ్, క్రైస్తవ బోధకులు ఫాదర్ ప్రసాద్, పిఠాపురం ఉమర్ ఆలీషా నవమ పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషాలు ప్రసంగించారు.

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో ఉన్న సూఫీ సిద్ధాంత, భగవద్గీతా బోధనల ఆధ్యాత్మిక కేంద్రంగా పేరొందిన ఉమర్ ఆలీషా పీఠం ఈ కార్యక్రమాన్ని అత్యంత గౌరవ ప్రపత్తులతో నిర్వహించింది. తొలుతగా స్వామి ఆత్మ విద్యానంద ప్రసంగిస్తూ 150 సంవత్సరాల క్రితం అమెరికాలోని షికాగోలో జరిగిన అంతర్జాతీయ మత సమ్మేళనంలో స్వామి వివేకానంద ప్రసంగిస్తూ ప్రపంచ దేశాలన్నిటిలోనూ ప్రజలు కేవలం ఒక్కొక్క మతాన్నే విశ్వసిస్తుండగా భారతదేశంలో ప్రజలు భిన్నత్వంలో ఏకత్వానికి తమ దేశం చక్కటి ఉదాహరణ అని చెప్పడాన్ని గుర్తు చేస్తూ మతానికీ, అశాంతికీ సంబంధం లేదని చెప్పారు. అనంతరం ఇస్లామిక్ ప్రతినిధి షేక్ మక్బూల్ అద్భుతంగా ప్రసంగించి ఇస్లాం మతం పరోపకారాన్ని మాత్రమే బోధించిందనీ అన్నారు. బ్రహ్మకుమారి శివలీల ప్రసంగిస్తూ మానవ జీవితంలో బాహ్యాసౌందర్యం కంటే అంత:కరణ అనబడే మనోవికాసం ప్రధానమైనదని అన్నారు. బౌద్ధ రచయిత నటరాజ్ మాట్లాడుతూ ఆత్మ చైతన్యం ద్వారా బుద్ధుడు అహింసా మార్గానికి బాటలు వేయవచ్చని అన్నారు. ఫాదర్ ప్రసాద్ తన ప్రసంగంలో క్రైస్తవులు శాంతి కోసం, పరోపకారం కోసం జీవితాన్ని అంకితం చేయాలని భావిస్తారని అన్నారు. చివరగా సభాధ్యక్షులు, డా॥ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ భిన్నమత ప్రవక్తల నుండి ఎంతో ప్రభావవంతమైన స్ఫూర్తి ఏక సూత్రంగా వెలువడిందనీ, భగవంతుని చేరేందుకు గల వివిధ మార్గములలోని సారూప్యత ఈ సభలో గోచరించిందనీ, తమ ప్రయాస సత్ఫలితాన్నిచ్చిందనీ అన్నారు. అనంతరం భక్తులందరికి ప్రసాద వితరణ జరిగింది. పీఠం తరఫున కళాభారతి ప్రక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డా॥ ఉమర్ ఆలీషా ప్రారంభించారు.

## గీతం అడ్మిషన్ల సమాచారం

సాగర్‌నగర్ః ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ,బిఎస్సీలో బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్,బయోటెక్నాలజీ,ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నారు.అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్,పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నారని నరసింహం పేర్కొన్నారు . గీతం సంస్థల ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ లో ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్‌ఆర్, ఆపరేషన్స్ & సిస్టమ్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌లకు ప్రాక్టీస్ స్కూల్‌గా ఎంబిఎ (హెచ్‌ఆర్) కోర్సుకు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మేనేజ్‌మెంట్ అకౌంటింగ్), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిజినెస్ అనలటిక్స్) కోర్సులకు ఐదేళ్ల ఎంబిఎ కోర్సుకు (ఇంటిగ్రేటెడ్), బికామ్ (ఆనర్స్) కోర్సుకు 2018 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నామన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పేరుతో సంక్షేమ హాస్టళ్ల మూసివేతకు రంగం సిద్ధ!

### వివరాలు, నివేదికలు సిద్దం చేసిన అధికారులు

చోడవరం : బడుగు, బలహీన వర్గాల విద్యార్ధులకు మెరుగైన విద్య, ఆహారం అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేయబడిన సంక్షేమ హాస్టళ్లను ఇంటిగ్రేటెడ్ పేరుతో ఈ యేడాది మరిన్ని హాస్టళ్ల మూసివేతకు ప్రభుత్వం రంగం సిద్దం చేస్తోంది. ప్రతీ యేటా ఈ విధానంతో సంక్షేమ హాస్టళ్లను మూసివేస్తున్నారు. మూడేళ్ల క్రితం జిల్లాలో 84 ఎస్సీ వసతి గృహాలుండగా ప్రస్తుతం 32కు తగ్గిపోయాయి. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఈ యేడాది వంద లోపు విద్యార్దులు ఉన్న వసతి గృహాల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ప్రభుత్వం ఎస్సీ విద్యార్దుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయిలు కుమ్మరిస్తున్నా, ... క్షేత్రస్దాయిలో వసతి గృహాల పనితీరు మెరుగుపడడం లేదు. విద్యార్దులకు సరైన మౌళిక వసతులు కల్పించడం లేదు. మూడేళ్ల నుండి ప్రభుత్వం కొన్ని హాస్టళ్లను ఇంటిగ్రేటెడ్‌గా మార్చింది. ఇప్పటి వరకు పది ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లను ఏర్పాటు చేసారు. ఇదే తరహాలో ప్రభుత్వం ప్రతీ యేడాది వసతి గృహాల సంఖ్యను కుదిస్తోంది. గతంలో మాదిరిగా వసతి గృహాలు అందుబాటులో లేకపోవడంతో, దూర ప్రాంతాలకు వెళ్లేందుకు విద్యార్దులు, వారి తల్లితండ్రులు ఆశక్తి చూపటం లేదు. దీని కారణంగా దళిత విద్యార్దుల చదువు కుంటుపడుతోంది. జిల్లాలో 32 వసతి గృహాల్లో సుమారు 3,265 మంది విద్యార్దులు చదువులు సాగిస్తున్నారు. ప్రస్తుతం ఆయా వసతి గృహాలను ఇంటిగ్రేటెడ్‌గా వసతి గృహాలుగా మార్చేందుకు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నారు. ప్రస్తుతం 32 ఎస్సీ వసతి గృహాల్లో వందలోపు విద్యార్దులు ఉన్న వసతి గృహాల వివరాలను సేకరిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో వందలోపు విద్యార్దులు ఉన్న వసతి గృహాలు సుమారు 18 ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు నివేదికలు సిద్దమయ్యాయి. ఇదే జరిగితే ఈ యేడాది మరింత మంది విద్యార్దులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉంది. ఔట్ సోర్సింగ్ సిబ్బంది పరిస్దితి మరీ దయనీయమైంది. వసతి గృహాలు ఎత్తేయడంతో ఏళ్ల తరబడి ఉపాధి పొందుతున్న పలువురు నిరుద్యోగులుగా మారుతున్నారు.

***రమణమూర్తి, డీ.డి. సాంఘిక సంక్షేమ శాఖ :*** వసతి గృహాలు మూసేయాలని ప్రభుత్వం నుండి ఇం&ఆ ఉత్తర్వులు రాలేదన్నారు. వందలోపు విద్యార్దులు ఉన్న వసతి గృహాల వివరాలను సేకరిస్తున్నామన్నారు. ఒకటి నుండి పది వరకు ఏఏ తరగతుల్లో ఎంత మంది విద్యార్దులు చదువుతున్నారనే వివరాలు నివేదిక తయారు చేసామని తెలిపారు.

వసతి గృహాల విషయంలో సాంఘిక సంక్షేమ శాఖ కమీషనరేట్ నుండి ఎటువంటి ఉత్తర్వులు వచ్చినా అమలు చేసేందుకు సిద్దంగా ఉన్నామని తెలియజేసారు.

## మంచినీరు ... మహా ప్రభో! పట్టించుకోండి

### అడుగంటుతన్న భూగర్భజలాలు.. పట్టించుకోని పాలకులు, అధికారులు



చోడవరం : చోడవరం మేజర్ పంచాయితీలో ప్రస్తుతం మంచినీటి సమస్య తీవ్రంగా మారింది. సాధారణ రోజుల్లో ఇక్కడ త్రాగునీటి సరఫరా అంతంతమాత్రంగానే ఉంటోందని, ప్రస్తుతం వేసవి కావడంతో అది మరింత తీవ్ర రూపంగా మారిందని స్దానికులు, మహిళలు ఆరోపిస్తున్నారు. కొన్ని చోట్ల త్రాగునీటి కొళాయిలు వృధాగా పోతుంటే, మరి కొన్ని చోట్ల మూడు నాలుగు రోజులకు ఒకసారి కొళాయిలు వస్తుంటాయి. కొన్ని వార్డుల్లో కనీసం పావుగంట కూడా త్రాగునీటి సరఫరా జరగదు. ప్రతీ రోజూ ఏదో ఒకచోట అంతరాయంతో రక్షిత మంచి నీటి పథకాలకు సరఫరా ఆగిపోతుండటం, దాన్ని రోజుల తరబడి పంచాయితీ సిబ్బంది పట్టించుకోపోవడంతో దాహం కేకలు మిన్నంటుతున్నాయి. పట్టణంలో కొత్తగా నిర్మించిన 3 లక్షల లీటర్ల కెపాసిటి కలిగిన రెండు మంచినీటి ట్యాంకులకు పంప్‌హౌస్ నుండి వెళ్లే పైపులైన్లు దెబ్బతిని 10 రోజులు కావస్తున్నా పంచాయితీ అధికారులు పట్టించుకోలేదు. గౌరీపట్నం నదిలో గల పంప్‌హౌస్ పైపులైన్లు జంక్షను వద్ద దెబ్బతిన్నాయి. వాస్తవానికి ఈ పైపులైన్ నిర్మాణంలో మొదటే లోపముంది. నిత్యం భారీ వాహనాలతో ట్రాఫిక్ రద్దీగా ఉండే బి.ఎన్.రోడ్డును క్రాస్ చేస్తూ గౌరీపట్నం నుండి చోడవరం వరకు త్రాగునీటి పైపులైన్ వస్తుంది. అటువంటి క్రాస్ రోడ్లు వద్ద ఎం.ఎస్. పైపులైన్లు వేయాలి. కానీ కేవలం ప్లాస్టిక్ పైపులు వేసారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో 30 టన్నులకు పైబడి లోడుతో గ్రానైట్ లారీలు వేగంగా వెళుతుంటాయి. ఈ అదురుకు రోడ్డుక్రింద వెళుతున్న పైపులైన్లు, జాయింట్లు లూజై నీరు లీకై వృధాగా బయిటకు పోతున్నాది. అలాగే యడ్లవీధి ట్యాంకు పైపులైన్లు కూడా చాలా చోట్ల దెబ్బతిన్నాయి. వీటిని పూర్తిగా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో తరచూ నీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. దీంతో పట్టణంలోని కోఆపరేటివు కోలనీ, బాలాజీ నగర్, ద్వారకానగర్, దుర్గాకోలనీ, బానయ్యకోనేరు, కోటవీధి, నౌడువీధి, అన్నవరం, చిన్నబజారు , పిల్లావారితోట తదితర ప్రాంతాలకు మంచినీటి సరఫరాలో తరచూ అవాంతరాలు ఏర్పడుతున్నాయని మహిళలు ఆరోపిస్తున్నారు. భారీపైపులైన్లు మరమ్మత్తులు తెలిసిన టెక్నికల్ మెకానిక్ లేకపోవడంతో భారీపైపులైన్లు సైతం ఉమ్మొతడి మరమ్మత్తులు చేపడుతూ ప్రబుత్వం నుండి బిల్లుల రూపంలో భారీ మొత్తాలను అధికారులు జేబులో వేసుకుంటున్నారు. అసలే వేసవి కావడంతో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని జిల్లా కలెక్టరు ఆదేశాలు జారీ చేసినప్పటికి, పంచాయితీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తక్షణం ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు.

## అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- ప్రసంగించిన వి.సి. నాగేశ్వరరావు

ఆంధ్రా యూనివర్శిటీ : సాంకేతిక ప్రగతితో విస్తృత మవుతున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని, లేని పక్షంలో వెనుకబడి పోతామని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగ సమావేశ మందిరంలో 'ఐఓటి బూట్ క్యాంప్' ఐదు రోజుల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఐఓటి నేడు ఒక సాధనంగా మారిందన్నారు. స్పేస్ టెక్నాలజీలో సైతం ఐఓటిని వినియోగించే దిశగా పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయుక్తమైన కార్యక్రమాలను నిరంతరం విభాగం అందిస్తోందన్నారు.

సదస్సు కన్వీనర్ ఆచార్య ఎస్.పల్లంశెట్టి మాట్లాడుతూ భవిష్యత్ ఆవిష్కరణలదేనన్నారు. కార్యక్రమంలో డి.కావ్య తదితరులు ప్రసంగించారు. అనంతరం అతిధులను సత్కరించారు.

## నేటి నుండి హనుమజ్జయంతి ఉత్సవాలు

సింహాచలం : సింహగిరి మెట్ల మార్గంలో శ్రీ సింహాద్రి అప్పన్న స్వామి అనుబంధ ఆలయమైనటువంటి శ్రీ ఆంజనేయ స్వామి వారి హనుమజ్జయంతి ఉత్సవములు వైశాఖ శుద్ధ అష్టమి అనగా నేటి నుండి వైశాఖ బహుళ దశమి అనగా 10 వ తరీకు లక్ష్మివారం వరకు విశేష ఉత్స వములు జరుగును ప్రేత్యేకించి హనుమజ్జయంతి 10 వ తేదీ నాడు ఉదయం 6 గం ల నుండి 8 వరకు పంచామృత అభిషేకములు 8 నుండి 11 వరకు విశేష సహస్రనామార్చన 11 గం ల కు శ్రీ రామ పట్టాభిషేక సర్గ పారాయణం 11 :30 నుండి 12 వరకు పూర్ణాహుతి మధ్యాన్నం 12 గం ల నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ సాయంత్రం 4 గం ల కు భజనలు మరియు ఆ రోజున విశేష కార్యక్రమముల జరుగును అని కావున సింహాచల గ్రామ ప్రజలు భక్తులు ఈ కార్యక్రమములలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించవలసిందిగా సింహాచలం దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ కోరారు .

## యువ బాలభక్త సమాజం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### వచ్చే నెలలో శ్రీ వరాహలక్ష్మి నరసింహస్వామి సోదరి శ్రీ పైడి తల్లమ్మ పండగ



సింహాచలంః శ్రీ వరాహలక్ష్మి నరసింహస్వామి సోదరి శ్రీ పైడి తల్లమ్మ పండగ వచ్చే నెలలో జరగనున్న నేపథ్యంలో పండగను పురస్కరించుకుని యువ బాలభక్త సమాజం ఆధ్వర్యంలో 11వ క్రికెట్ టోర్నమెంట్ నేడు సింహచలం విజినిగిరిపాలెంలో వి జె ఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మరియు టిడిపి నాయకుడు కో ఆపరేటివ్ బ్యాంకు ప్రెశిడెంట్ కర్రి స్వామి ముఖ్య అతిధులుగా హాజరై టోర్నీని ప్రారంభించారు.

ఇందులో 45 టీంలు పాల్గొంటాయని విజినిగిరిపాలెం సింహపురి కాలనీ జట్ల మధ్య ఆరంభం అయిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటుగా గంట్ల కిరణ్, నరవాల అప్పారావు, మజ్జి సూరిబాబు ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## చిన్నారులపై దాడులా!?

జమ్ముకశ్మీర్‌లోని షాపియన్‌లో పాఠశాల బస్సుపై రాళ్ళదాడి మూలంగా ఇద్దరు పిల్లలు గాయపడటం దిగ్భ్రాంతికరం. గాయపడినవారిలో ఆరేండ్ల బాలుడి తలకు బలమైన దెబ్బ తగిలింది. కశ్మీర్‌లో బంద్ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో స్కూల్ బస్సుపై దాడి జరిగిందనే అభిప్రా యం ఉన్నది. ఎంత బంద్ పిలుపు ఇస్తే మాత్రం బడిపిల్లలపై దాడి సమర్థనీయం కాదు. ఈ దారుణాన్ని అధికార, ప్రతిపక్షాలతోపాటు భిన్నవర్గాలు తీవ్రంగా ఖండించాయి. ఈ బుద్ధిహీన, పిరికి చర్యకు పాల్పడినవారిపై చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తి అన్నారు. రాళ్ళదాడి ద్వారా ఉద్యమకారుల ఆశయం నెరవేరుతుందా అంటూ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. ఇటువంటి విచక్షణారహిత చర్యలను రాజకీయపక్షాలు ఖండించగలిగే స్థితిలో ఉండటం, ప్రజాభిప్రాయం వీరికి అనుకూలంగా ఉం డటం ఊరట కలిగిస్తున్నది. 2016 నుంచి కశ్మీర్‌లోని పరిస్థితి కంటతడి పెట్టిస్తున్నది. తాజా రాళ్ళదాడి రెండు అంశాలను చర్చానీయాంశం చేస్తున్నది. ఒకటి రాళ్ళదాడికి పాల్పడుతున్న పిల్లల పట్ల ప్రభుత్వం అనుసరించవలసిన విధానంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రెండవది కశ్మీర్‌లో విద్యారంగ దుస్థితి. పిల్లల చదువులు సజావుగా సాగకపోవడానికి కారణం ఎవరు? ఈ దుస్థితిని చక్కదిద్దడానికి తీసుకోవలసిన చర్యలేమిటి అనేది కూడా తీవ్రంగా చర్చించవలసిన అంశం. కశ్మీర్‌లో తీవ్రవాదం పెచ్చరిల్లడం, పాఠశాలలు, కళాశాలలు నడువకపోవ డం, యువతలో నైరాశ్యం మొదలైనవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడిన అంశాలు. హిజ్బ్ కమాండర్ బుర్హాని వానిని 2016లో భద్రతా దళాల కాల్పుల్లో మరణించిన తర్వాత కశ్మీర్‌లో హింసాకాండ పెచ్చరిల్లింది. మిలిటెంట్లు నిరవధిక బంద్ పిలుపు ఇవ్వడమే కాకుండా ఇరువై ఐదు పాఠశాల భవనాలను తగులబెట్టారు. కొన్ని నెలలపాటు బడులు నడువలేదు. ఆ తర్వాత కాలంలో మిలిటెంట్లు బంద్ పిలుపు ఇచ్చినప్పుడల్లా ప్రభుత్వమే ముందుగా విద్యా సంస్థలను మూసివేయడం మొదలుపెట్టిందనే విమర్శలున్నాయి. బాధ్యులు ఎవరైనా లక్షలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. హింసాకాండ మూలంగా పిల్లలు కనీసం ఇంటి ముందు ఆడుకునే పరిస్థితి లేదు. బడుల పరిస్థితి ఇట్లా ఉంటే విశ్వ విద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలు రణరంగాలుగా మారాయి. పోలీసులు ప్రవేశించడం, విద్యార్థులు నిరసన ప్రదర్శనలు చేయడం సాధారణమైంది. విద్యార్థులు ఇండ్లకే పరిమితం కావడం వల్ల నెలకొనే సామాజిక పరిస్థితులు ఎట్లా ఉంటాయనే చర్చ నడుస్తున్నది. వారి లో మానసిక అనిశ్చితి నెలకొంటుంది. అదొక సామాజిక రుగ్మతగా మారుతుంది. విదేశీ శక్తులు వీరిని తమకు అనుకూలంగా మలుచుకునే ప్రమా దం ఉన్నది. విదేశీ శక్తుల సంగతి ఎట్లా ఉన్నా కశ్మీ ర్ ప్రజల క్షేమం కోరుకునే ఉద్యమకారులు మాత్రం పిల్లల భవిష్యత్తును పణంగా పెట్టకూడ దు. బంద్‌లు హింసాకాండ సాగినప్పటికీ, బడి పిల్లల చదువులకు అంతరాయం కలుగకూడదు. ఏడాదిలో అరువై శాతం, కొన్నిచోట్ల డెబ్బయి శాతం విద్యా సంవత్సరం దెబ్బతింటే పిల్లలెట్లా బాగుపడుతరు? విద్యావంతులు లేకపోతే కశ్మీర్ సమాజం భవిష్యత్తు అంధకారంగా మారదా? రాజకీయపక్షాలు, వేర్పాటువాదులు, కశ్మీర్‌లోని భిన్న రంగాలకు చెందిన ప్రముఖులు బడిపిల్లల చదువుకు అంతరాయం కలుగనీయమనే ఒక నిశ్చితాభిప్రాయానికి రావాలె. కశ్మీర్‌లో కొత్తతరం పిల్లలంతా తుపాకీ మోతల మధ్య పుట్టి పెరిగినవారే. వారికి మిలిటెంట్ కార్యకలాపాలు, ప్రభుత్వ దాడులు తప్ప ప్రజాస్వామ్య ప్రక్రియ, శాంతియుత జీవనం తెలువదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై నిరసన తెలుపడానికి పిల్లలు రాళ్ళదాడులకు దిగడం ఒక కొత్త పోరాటంగా ముందుకువచ్చింది. 2016 నుంచి కశ్మీర్‌లో అశాంతి ఎక్కువైంది. సాంత్వన చర్యలు తీసుకొని చర్చలకు అనుకూల పరిస్థితులు కల్పించాలనే వాదనకు బలం చేకూరింది. మొదటిసారి రాళ్లదాడికి పాల్పడినవారికి క్షమాభిక్ష పెట్టాలని కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి దినేశ్వర్ శర్మ సూచించారు. దీంతో మెహబూబా ముఫ్తి ప్రభుత్వం 2008 నుంచి 2014 వరకు రాళ్ళదాడి కేసులు గల 4,600 మందికి క్షమాభిక్ష ప్రకటించింది. ఈ ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. రెండవసారి దాడులకు పాల్పడిన వారిపై కూడా కేసులు ఉపసంహరించుకోవాలనే ప్రతిపాదన ఉన్నది. ఈ దశలోనే స్కూలు బస్సుపై దాడి ఘటన జరిగింది. దీంతో రాళ్ళదాడులకు పాల్పడేవారి పట్ల బుజ్జగింపు ధోరణి ఏమిటని కొందరు వాదిస్తున్నారు. కానీ పాఠశాల బస్సుపై దాడికి పాల్పడిన వారి లక్ష్యం కూడా పరిస్థితి మళ్ళా మొదటికి రావాలనేదే.

# ఆడబిడ్డలకు రక్షణగా కదులదాం



గాజువాక: బాలికలకు, మహిళలకు రక్షణగా ఉంటూ మహిళలపై అకృత్యాలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న వారిని భరతం పట్టాలని పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.గణబాబు పిలుపునిచ్చారు. సోమవారం ఆర్బర్ డివిజన్ మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏసీపి రంగరాజు ఆధ్వర్యంలో సి.ఐ. ఇ,కేశవరావు పర్యవేక్షణలో రామకృష్ణాపురం నుంచి శ్రీహరిపురం కోరమండల్ వరకు పలు విద్యాసంస్థలు చెందిన విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆడబిడ్డలకు రక్షణగా కదులుదాం అన్న నినాదంతో ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మాట్లాడుతూ మానవ మృగాలు మహిళలపై చేస్తున్న అత్యాచారాలను శాశ్వతంగా నిర్మూలించాలని, అందుకు మనమందరం బాధ్యత వహించాలని అన్నారు. మహిళకు అన్నివిధాలుగా రక్షణగా నిల్చేందుకు అనేక చట్టాలున్నప్పటికి, పగడ్భందిగా అమలు కాకుపోవడం వలన ఈ పరిస్థితి నెలకొందని అన్నారు. మానవ మృగాలు చట్టాలకు బయపడకుండా అత్యంత దారుణంగా అఘాయిత్యాలకు పాల్పడుతుండం దారుణమని ఆందోళన వ్యక్తం చేసారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, ఎవ్వరిని ఉపేక్షించేది లేదని ఇటువంటి పరిస్థితిని సమ్మూలనంగా రూపమాపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలు భయపడక్కరలేదని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం స్టేషన్ సిబ్బంది, నాయకులు సీరం పైడిరాజు, ఉరుకూటి డేవిడ్, ప్రభావతి, అమరావతి, మంజు, లక్ష్మి, జోజిబాబు, వివిధపాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుల, విధ్యార్దులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఏఎస్పీ అరీఫ్‌హఫీజ్



నర్సీపట్నం : సమాజంలో జరిగే అత్యాచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం ఏఎస్పీ అరీఫ్‌హఫిజ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆడపిల్లలను రక్షిద్దామని భారీ ఎత్తున నర్సీపట్నంలో ర్యాలీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ మీకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడు రక్షణగా ఉంటుందన్నారు. మృగాల పట్ల కొరడా ఝులిపించేందుకు షీటీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. చిన్నపిల్లలకు, ఆడపిల్లలకు అత్యాచారం పట్ల అవగాహన కల్పించామన్నారు. మహిళా పోలీస్‌స్టేషన్ల డిఎస్‌పి జె.పాపారావు మాట్లాడారు. అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ మాట్లాడుతూ మహిళా సాధికారిత కాకుండా మహిళా హక్కుల పరిరక్షణ ఉండాలన్నారు. ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ అత్యాచార సంఘటనలు జరగకుండా నిఘా వేచి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.సూర్యారావు, డిఎఫ్ఒ శేఖర్‌బాబు, సిఐలు సింహాద్రినాయుడు, రేవతమ్మ పాల్గొన్నారు. అనంతరం ఐసిడిఎస్ పిఒ శ్రీకళ బాల్యవివాహాల వల్ల నష్టాలు, శిక్షలను గురించి తెలియజేశారు.

## వైకపా అధికారంలోకి వస్తే

# ప్రజా సమస్యలన్నీ తీరుస్తాం



విశాఖపట్నం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు విజయసాయిరెడ్డి పాద యాత్ర ఉత్తర నియోజక వర్గంలోని 39వ వార్డు నుండి ప్రారంభించారు. ఈ పాదయాత్ర మాధవధారలో గల మౌళి క్యాజిల్స్ నుండి మహిళాలు హరతులు లిచ్చిన తరువాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అవినీతి పేరుకుపోయిందని అన్నారు. అభివృద్ది చేసామంటు పేద ప్రజలను మోసం చేస్తునన్నారని అవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అంత గమనిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీని ఒడిస్తారని అశ భావం వ్యక్తం చేసారు. అదేవిదంగా ప్రత్యేక హెూదా ప్రజల హక్కు అన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బిజెపి ప్రభుత్వం రెండు కలసి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఆంద్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా వచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. అదేవిదంగా ఈ ప్రాంతంలో చాల సమస్యలున్నాయని వాటిని పరిష్కారించవలసిన ప్రభుత్వం నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఈ సమస్యలన్ని పరిష్కారించాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి అద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్తలు సనపల చంద్రమౌళి, పసుపులేటి ఉషాకిరణ్, సత్తిరామకృష్ణరెడ్డి, కర్నూల్ శాసన సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, పార్లమెంట్ నియోజవ వర్గం ఇన్‌చార్జి తైనాల విజయ్‌కుమార్, నగర అధ్యక్షులు మళ్ళ విజయప్రసాద్, తూర్పు నియోజక వర్గం సమన్వకర్త వంశీకృష్ణశ్రీనివాస్, ఉత్తర నియోజక వర్గం వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో మహిళాలు పాల్గొన్నారు.

# కవి సమయం

## 'మహా సంగ్రామం'

సంగ్రామమే... మహా సంగ్రామమే
మానవ జీవన యానం.
జన జీవన పయనంలో గమ్యం చేరే వరకు
సంగ్రామ యోధులై సాగించాలి
తన్ను-తాను రక్షించుకొంటూ;
ఎదుటవార్ని రక్షించే సమరశీలులై మెలగాలి ...॥సం॥
తెల్లవారిందే తడువు
తుంభా - దుడ్డా పట్టుకొని
పరుగు - నడకలు కొందరైతే;
కారులు - వేన్‌లు కొందరైతే;
బస్సులు - లారీలు కొందరైతే;
బైక్‌లు కొందరైతే;
ఘీంకార శబ్దాలతో అందరు
పరుగులు తీస్తుంటే; కనురెప్పపాటులో;
ట్రాఫిక్ సిగ్నల్స్ సెంటర్‌లో రెడ్ సిగ్నిల్ పడితే;
ట్రాఫిక్ నిబంధనల హెచ్చరికలు వినబడుతుంటే ...॥సం॥
భుజాన నాగలి పట్టుకొని బయలుదేరిన రైతన్న
పైర్ పొలంలో సంగ్రామమే
ఫలసాయం ఇంటికి వచ్చే వరకు
మహాసంగ్రామమే
హోరున - పోరున - ఘోరున
సాగేసంద్ర కెరటాలపై
రాటుకు - పోటుకు
మునుగుతూ - తెలుతూ
పడవను నడ్పె జాలారుల జీవనయానం
మహా సంగ్రామమే.
మేఘాలలో - గాలి మేఘాలలో
విమానయానాలలో జనజీవనం
మహా సంగ్రామమే ...॥సం॥

రచయిత
యల్.సిద్ధూ
సెల్:7702977293

# పంచాంగం

మాసం : చైత్ర ; తిథి: నవమి రా.5.21 ధనిష్ఠ ఉ.7.10
వ.మ. 2.55ల 4.38

మంగళవారం
08-04-2018

a **మేషం** :అవివాహితులకు అనుకూలం. శస్త్ర చికిత్స సమయంలో వైద్యులకు ఏకాగ్రత అవసరం. చేతి వృత్తులు, చిరు వ్యాపారులు, చిన్న తరహా పరిశ్రమల వారికి ఆశాజనకం. ఉద్యోగులు అపరిచిత వ్యక్తుల పట్ల వ్యవహరించండి. కుటుంబీకులతో ఉత్సాహంగా గడుపుతారు. b **వృషభం** : పిల్లల, ప్రియతముల విషయంలో అధికంగా ఖర్చు చేస్తారు. అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. పెద్దల సానుభూతి లభిస్తుంది. కిరాణా, ఫ్యాన్సీ, గృహోపకరణ వ్యాపారులను పురోభివృద్ధి. c **మిధునం** : విద్యా విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ లభిస్తుంది. నూతన వస్తు ప్రాప్తి. విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. పండ్ల, కూర, పానీయ వ్యాపారస్తులకు అనుకూలం. d **కర్కాటకం** : స్త్రీలు భేషజాలు పోకుండా పరిస్థితులకు అనుగుణంగా మెలగవలసి ఉంటుంది. కార్య సాధనలో జయం పొందుతారు. నూతన వ్యాపారాలకు సంబంధించిన ఒక నిర్ణయానికి వస్తారు. భాగస్వామి విషయంలో ఆందోళన చెందుతారు. రావలసిన ధనం సకాలంలో మీ చేతికందును. e **సింహం** : దూర ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులను సంప్రదిస్తారు. మీ అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ఖర్చులు అధికమైనా ప్రయోజనపరంగా ఉంటుంది. f **కన్య** : వ్యాపార రంగంలోని వారికి అభివృద్ధి కానవస్తుంది. ఆర్థిక లావాదేవీలకు అనుకూలం. ఆరోగ్య విషయంలో జాగ్రత్త పాటించండి. కుటంబ సభ్యుల ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. g **తుల** : ఊహించని ఖర్చులు మీ అంచనాలు దాటిన మిత్రుల సహాయ సహకారముల వలన సమసిపోగలవు. ఉద్యోగస్థులకు పురోభివృద్ధి కాన వచ్చిన కొంత మంది మాట తీరు, కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తుంది. కొంత మంది మిమ్మల్ని ధన సహాయం అర్థిస్తారు. h **వృశ్చికం** : విందులు, వినోదాల్లో పాల్గొంటారు. నూతన పరిచయాలు పెంచుకుంటారు. సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఏకాగ్రతతో వ్యవహరిస్తారు. నిరుద్యోగులకు అవకాశం లభించిన దాన్ని వినియోగించుకోలేరు. i **ధనుస్సు** : వృత్తి, వ్యాపారానికి సంబంధించి ఓ సమాచారం కలవర పరుస్తుంది. సృజనాత్మకంగా ఆలోచిస్తారు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించి కీలకమైన సమాచారం అందుకుంటారు. j **మకరం** : కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. మీ కళత్రం మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. మీ సంతానం ఆరోగ్యం, విద్యా విషయాల గురించి ఆలోచిస్తారు. వాహన యోగం పొందుతారు. k **కుంభం** : ఏజెంట్లు, బ్రోకర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు శ్రమకు తగిన ఫలితం కానవస్తుంది. మీ అంతరంగిత సమస్యలకు పరిష్కార మార్గం కానరాగలదు. మీ అలవాట్లు, బలహీనతలు అదుపులో ఉంచుకోవడం మంచిది. L **మీనం** : కొబ్బరి, పండ్ల, పానీయ వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. స్పెక్యులేషన్ కలసిరాగలదు. వృత్తులలోని వారికి, పౌరోహితులకు చికారు తప్పదు. పారిశ్రామిక రంగంలోని వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోకండి.

# పసుపు కుంకుమలతో ప్రకాశించే కాశీ విశాలాక్షి!

## సంకీర్తన



అయోధ్య, మధుర, హరిద్వార్, కాంచీపురం, కాశీ, ఉజ్జయిని, ద్వారక సప్త మోక్షప్రదాయికాల్లో కాశీక్షేత్రం శ్రేష్టమైనది. ఈ పుణ్యస్థలంలో మహావిష్ణువు ముక్కంటిని పూజించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఓ సారి సూర్యభగవానుడు ఆకాశ మార్గాన్ని వెళ్తుండగా, మహావిష్ణువు కాశీలో శివలింగపూజలో లయించి ఉండటం గమనిస్తాడు. ఉమాపతి కొలువైన ఈ పుణ్య స్థలంలో పూజలు చేస్తే అత్యంత పుణ్య ఫలం లభిస్తుందని మహా విష్ణువుచే తెలుసుకుని ఆదిత్యుడు ఆ ప్రాంతంలో లింగాన్ని స్థాపించి పూజించసాగాడు. మహావిష్ణువు మాత్రమే గాకుండా, సృష్టికర్త బ్రహ్మకూడా ఈశ్వరుని వేడు కుంటూ పది అశ్వమేథయాగాలను చేశాడు. ఇప్పటికీ దశాశ్వమేథఘాట్ అనే పుణ్యతీర్థాన్ని కాశీలో చూడగలుగుతాం. ఈ దశాశ్వమేథఘాట్‌కు ఇప్పటికీ బ్రహ్మదేవుడు పూజలు చేస్తుంటాడని ప్రతీతి. అటువంటి ఈ పుణ్యస్థలిలో భక్తులను బ్రోచే జగన్మాత విశాలాక్షిగా కొలువైంది. ఈ శక్తిపీఠంలో విశాలాక్షి గర్భాలయంలో రెండు రూపాలతో దర్శనమిస్తుంది. ఒకరూపం స్వయంభువు. మరొక రూపం అర్చామూర్తి. మనం ఆలయంలోని ప్రవేశించగానే ముందుగా అర్చామూర్తిని, అటు పిమ్మట స్వయం భువును దర్శించుకోవాలి. పసుపు కుంకుమలతో ప్రకాశిస్తూ, పుష్పమాలాంకృతురాలైన ఆమెను భక్తులు మనసారా పూజిస్తే కోరిన కోరికలు తప్పక నెరవేరుతాయని విశ్వాసం. బ్రహ్మ దేవుని మాట ప్రకారం.. దక్షుడు తన కూతురు సతీదేవిని శివునికిచ్చి పెళ్లి చేశాడు. సతీసమేతంగా శివుడు కైలాసములో ముల్లోకవాసుల పూజలందుకుంటున్నాడు. కొంతకాలం తర్వాత ప్రయాగక్షేత్రంలో నవ బ్రహ్మలు సత్రయాగాన్ని చేయసాగారు. ఆ యాగానికి త్రిమూర్తులతో పాటు అష్టదిక్పాలకులు, ప్రజాపతులు, దేవతలు, మును లంతా విచ్చేశారు. ఆ సమయంలో దక్షప్రజాపతి యాగశాలలోకి ప్రవేశించాడు. దక్షుని రాకను చూసిన దేవతలంతా లేచి నిలబడి స్వాగతించారు. అయితే శంకరుడు కదలలేదు. శంకరుని చర్యను దక్షుడు అవమానంగా భావించాడు. శివుని చర్య వలన ధర్మం కుంటుపడుతోంది. అతడు నాకు అల్లుడైనందున శిష్యునితో సమానం. కాబట్టి నేను వచ్చినప్పుడు లేచి నిలబడి నన్ను గౌరవించాలి. నా కూతురిని ఇటువంటి దిగంబరికి, ఎముకలను నగలుగా ధరించేవానికి ఇచ్చినందుకు చింతిస్తున్నాను. ఇకపై ఇతని యాగాలలో హవిర్భాగాలు ఉండవని దక్షుడు నిందించాడు. అప్పటికీ శివుడు మౌనంగానే ఉన్నాడు. ఈ సంగతిని విన్న నందీశ్వరుడు కోపంతో దక్షుని ముఖం మేక ముఖమై పోతుందని శపిస్తాడు. నందికి కూడ హవిర్భాగాలు లేవని దక్షుడు మళ్లీ నిందించాడు. అంతటితో దక్షుని కోపం చల్లారలేదు. బృహస్పతి సవనమనే మహాయాగాన్ని చేయ సంకల్పించి, ఆ యాగానికి సమస్త దేవతలను ఆహ్వానాలు పంపాడు. కానీ తన కుమార్తెన సతీదేవికి, అల్లుడు శివునికి ఆహ్వానాలు పంపించలేదు. యజ్ఞానికి దేవతలంతా వచ్చారు. అందరూ దక్షుని యజ్ఞానికి శివుడు ఎందుకు రాలేదని ప్రశ్నించసాగారు. అందుకతడు శివుని రకరకాలుగా తూలనాడసాగాడు. దేవతలు దాన్ని సహించలేకపోయారు. ఈలోపు కైలాసంలో ఉన్న సతీదేవికి తన తండ్రి చేస్తున్న యాగానికి తనను ఆహ్వానించలేదనే కోపంతో, శివుని మాటను సైతం లెక్కచేయకుండా యజ్ఞశాలకు వెళ్లి, అక్కడ తండ్రిచే అవమానింపబడి యోగాగ్నిలో దగ్ధమైంది. ఆ సంభవాన్ని చూసిన రుద్రగణాలు యాగశాలను బీభత్సం చేయసాగాయి.

## జివిఎంసి గ్రీవెన్సుకు 132 ఫిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 132 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) సకలా రెడ్డి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 132 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 45 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 15, మూడవ జోన్‌కు సంబంధించి 5, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి 63, ఆరవ జోన్‌కు సంబంధించి 2 ఫిర్యాదులందాయి.

వీటిలో టౌన్ ప్లానింగ్ విభాగంకు సంబంధించి 37, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 9, ఇంజ నీరింగ్ విభాగానికి సంబంధించి 38, యుసిడి విబాగానికి సంబంధించి 4, సెక్రటరీ విభాగానికి సంబంధించి ఒకటి, సిటీవెటర్నరీ విభాగానికి సంబందించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 19, ఇతరులకు సంబంధించి 23 పిర్యాదులు అందాయి.

## అఘాయిత్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ యలమంచిలి రూరల్




యలమంచిలి: బాలికల అన్ని విధాలా నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. సోమవారం ఆడబిడ్డకు రక్షణగా కదులుదాం అనే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భారీ ఎత్తున పోలీసులు, అధికారులు పాల్గని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు రోజుల క్రితం గుంటూరులో జరిగిన చిన్నారి అత్యాచార సంఘటన విచారకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించిన తీరు దేశంలో ఏ ముఖ్యమంత్రి తీసుకోని నిర్ణయం తీసుకొని బాలికకు న్యాయం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, యలమంచిలి సిఐ విజయనాథ్, రూరల్ ఎస్సై రాము, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు, డిపిఒ శిరీషారాణి, ఎంపిడిఒ సందీప్, తహశీల్దార్ అప్పలరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## దోనెపై పర్యటించిన పీలా

అనకాపల్లి .... శారదానదిపై అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ దోనిలో పర్యటించారు. సైకిల్ యాత్రలో భాగంగా కశింకోట చేరుకున్న పీలా నది అవతల ఉన్న రైతులు ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు కార్యకర్తలతో కలిపి, దోనెపై వెళ్లడం అందరిని ఆకట్టుకుంది. ప్రమాదాన్ని లెక్కచేయకుండా, పర్యటించారు. అనంతరం అక్కడ రైతులు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వంతెన నిర్మాణానికి మంత్రి లోకేష్ రెండుకోట్ల 85 లక్షల రూపాయలు మంజూరు చేసారని చెప్పారు. మట్టి పరిక్షలు కూడా పూర్తి అయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

## మీ కోసం ప్రజావాణి 170 దరఖాస్తులు



విశాఖపట్నం : సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. సోమవారం మీకొసం కార్యక్రమానికి 305 దరఖాస్తులు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ జి. సృజన, జెసి 2 డా. సిరి, డిఆర్ఒ చంద్రశేఖర రెడ్డి, ఎస్‌డిసి సత్తిబాబు మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు 16 ఫొన్ కాల్స్

సోమవారం ఉదయం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా 16 ఫోన్ కాల్స్ ద్వారా బాధితులు తమ వినతులను విన్నవించుకున్నారు. డిఆరఎఒ చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ కాల&ఎస స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారలు వారి సమస్యలను పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు

## గవరపేట వీధిలో పర్యటించిన పీలా

అనకాపల్లి : కశింకోటలో సోమవారం సైకిల్ యాత్ర లో భాగంగా కశింకోట గ్రామంలో గవరపేట వీధి, ఆళ్ళ వారి వీధి, దళిత కాలనీలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సైకిల్ పై గ్రామంలో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వారం గ్రామంలో పారిశుధ్య కార్మికులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పాడుబడిన , వాడకంలో లేనీ నూతులను మూసివేయాలని ఆదేశించారు. ప్రత్యేక హొదా మంజూరు చేయడంలో కేంద్రం పై చేస్తున్న న్యాయ పోరాటం గురించి వివరించారు. బిజేపి ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయం గురుంచి ప్రజలకు వివరించారు.

## త్వరలో సబ్ రిజిస్ట్రార్ మార్పు

అనకాపల్లి : త్వరలో అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటుకి మారుస్తామని, ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రర్ సరోజ తెలిపారు. సోమవారం ఆమె స్దానిక సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాన్ని తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించారు. కార్యాలయ శిధిలావస్దకు చేరుకోవడంతో కార్యాలయాన్ని మరో చోటికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్దానిక రిజిస్ట్రర్ పురుషోత్తం ఆదేశించారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మరోచోట భవనం చూడడం జరిగిందని కార్యాలయాన్ని మార్చిన అనంతరం సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాన్ని తొలగించి నూతన భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే నిధులు మంజూరయ్యాయన్నారు. సిబ్బంది కొరత అధికంగా ఉన్న మాట వాస్తవమేనని అంగీకరించారు. నూతన సిబ్బందిని త్వరలో నియమిస్తామన్నారు. ఇక్కడ రిజిస్ట్రర్‌గా పనిచేసిన జిలాని బేగం, నర్సీపట్నంలో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు...

## డయల్ యువర్ కమిషనర్‌కు 13 ఫిర్యాదులు



విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 13 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి రెండు , రెండవ జోన్‌కు సంబంధించి రెండు, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి నాలుగు, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి, ఎ.ఇ (ఐ.టి) విభాగంకు సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడు రోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## కామాందుల పట్ల అప్రమత్తంగా ఉండాలి తాహశీల్దారు రవికుమార్ హెచ్చరిక



అచ్యుతాపురం: కామాందుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని తాహశీల్దారు రవి కుమార్ పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో అడపిల్లల పట్ల అమానుషంగా ప్రవర్తించిన కామాందులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ అధికారులు సోమవారం అచ్యుతాపురం జంక్షన్ వద్ద నిరసన, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి మహిళ తమకు జరిగిన అన్యాయం పట్ల ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్పెషలాఫిసర్ యమ్‌డి మిల్టన్ మాట్లాడుతూ ప్రతి మహిళ తనకు తాను రక్షించుకొవడానికి కుంగుపూ, కరాటే నేర్చుకోవాలన్నారు. స్త్రీల పట్ల అమానుషంగా ప్రవర్తించిన కామాందులను అవసరమైతే ఆత్మరక్షణ కొరకు చంపిన పర్వా లేదు అన్నారు. మగపిల్లలను తల్లిదండ్రులు సత్ప్రవర్తన, క్రమశిక్షణతో పెంచాలన్నారు. అనంతరం మానవహారంగా ఏర్పడి యువకులు స్త్రీలను చెల్లిగాను, తల్లిగాను భావించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏమ్‌పిడిఓ పి. బలరాముడు, ఎస్ఐ. మల్లేశ్వరరావు, వ్యవసా య అధికారి రంగాచారి ఏపియమ్ పద్మ, యమ్ ఈఓ దేవరాయల్, అర్‌డబ్ల్యుఎస్ జగదీశ్, ఈఓఆర్డీ వాసుదేవరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్తదాన శిబిరం



కొయ్యూరు : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 94వ వర్ధంతి సందర్భంగా అల్లూరి సేవా పౌండేషన్, యూత్ ఆధ్వర్యంలో బిసిటీవీ, ఏరియా నర్సీపట్నం వారిచే రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా కొయ్యూరు ఎంపిడిఒ ఇమ్మాను యేల్, మంప ఎస్సై శ్రీనివాస్ వచ్చి రక్తదానం చేశారు. ఇందులో సీదరి సన్యాసిరావు, బడుగు రమేష్‌బాబు, జి.చిన్నారావు, ఎస్.సూరిబాబు, అల్లూరి యూత్ సభ్యులు పాల్గన్నారు. 40 మంది యువకులు రక్తదానం చేశారని అల్లూరి సేవా పౌండేషన్ అధ్యక్షులు లకే సురేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు అంబటి నూకరాజు తెలిపారు. రక్తదాన శిబిరానికి విఆర్ఒ దిబ్బ వెంకటలక్ష్మి, ఆర్.శివప్రసాద్(ఆర్టీసి), రాజసాయి ప్రసన్న కుమార్ రాజు(పాంద్రంగి), కొర్రు రాజుబాబు (టీచర్), ఆడపా జగదీష్, పాండేషన్ సభ్యులు మీ సేవ శ్రీను, చిత్తిరి అప్పలనాయుడు, ఎన్.రాజేష్, డి.శ్రీనివాస్, జె.ఆనంద్, కె.సూరిబాబు, టి.మహేష్, కె.శ్రీను పాల్గొన్నారు.

# ఆడపిల్లల జోలికొస్తే ఖబడ్దార్

## ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు




విజయవాడ: ఆడపిల్లల జోలికొస్తే ఖబడ్దార్. అదే మీ చివరి దినం అంటూ బాలికలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే దుర్మార్గులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. సోమవారం విజయవాడలో ఆడబిడ్డకు రక్షగా కదులుదాం కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అంతకుముందు తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి ఇందిరాగాంధీ స్టేడియం వరకూ ప్రదర్శన చేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. దాచేపల్లి ఘటన దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు మానవత్వానికే సవాలు. అమ్మమ్మ ఇంటికి వెళ్దామని చెప్పి బాలికపై అత్యాచారం చేశాడు. నిందితుడిని ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకోవాలని అధికారులను ఆదేశించాం. 17 పోలీసు బృందాలు డ్రోన్లతో కూడా గాలించారు. ఇలాంటి ఘటనల్లో నిందితుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలి. వారికి భూమి మీద ఉండే హక్కు లేదు. దిల్లీలో నిర్భయ ఘటన జరిగితే అనకాపల్లిలో మహిళలు ఆందోళన చేశారు. పాదయాత్రలో ఉన్న నన్ను కలిసి ఆడపిల్లలకు అండగా నిలవాలన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక పోలీసు విభాగాన్ని బలోపేతం చేస్తాం. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. నిందితులకు మూడు నెలల్లో శిక్ష పడేలా న్యాయ వ్యవస్థ చర్యలు తీసుకోవాలి. దాచేపల్లి ఘటన చివరిది కావాలి. దాచేపల్లిలాంటి ఘటనలు పునరావృతమైతే నిందితులకు అదే చివరి దినం కావాలి. అంటూ మృగాళ్లకు గట్టిగా హెచ్చరికలు జారీ చేశారు.



## అభిశంసన తిరస్కరణపై సుప్రీంకెళ్లిన కాంగ్రెస్

దిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాపై తీసుకొచ్చిన అభిశంసన నోటీసును ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అభిశంసన నోటీసును తిరస్కరించడం చట్టవ్యతిరేకమని, ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొంటూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. జస్టిస్ మిశ్రాపై వెంటనే అభిశంసన ప్రక్రియ చేపట్టాలని పిటిషన్‌లో కోరింది.

జస్టిస్ దీపక్ మిశ్రాను భారత ప్రధాన న్యాయమూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నేతృత్వంలో ప్రతిపక్ష పార్టీలు గత నెలలో అభిశంసన నోటీసు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఏడు పార్టీలకు చెందిన 64 మంది రాజ్యసభ సభ్యులు ఈ నోటీసుపై సంతకాలు చేసి రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడుకు అందించారు. అయితే దీన్ని వెంకయ్యనాయుడు తిరస్కరించారు. జస్టిస్ మిశ్రాపై ప్రతిపక్షాలు చేస్తున్న అభియోగాలకు ఎలాంటి ఆధారాలు లేవని ఆ సందర్భంగా వెంకయ్యనాయుడు అన్నారు. ఆ నోటీసులో పెద్దగా పసలేదని, అందులోని ఆరోపణలు సమర్థనీయమైనవి కావని పేర్కొన్నారు.

అయితే వెంకయ్యనాయుడు నిర్ణయంపై ప్రతిపక్షాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఎంపీలు ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రాథమిక దశలోనే కొట్టివేయడం ఎంతమాత్రం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. నోటీసుపై కనీస సభ్యులు సంతకాలు చేసినప్పుడు దాన్ని విచారణ కమిటీకి పంపాలని, అంతేగానీ ఇలా తిరస్కరించడం చట్టవ్యతిరేకం అని పేర్కొంది.

రేపు రండి చూద్దాం..: జస్టిస్ చలమేశ్వర్

కాగా.. ఈ పిటిషన్‌ను త్వరితగతిన విచారించాలని కోరుతూ కాంగ్రెస్ నేత, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్.. జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నేతృత్వంలోని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అయితే రోస్టర్ విధానం ప్రకారం.. ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ముందుకే తీసుకెళ్లాలని జస్టిస్ చలమేశ్వర్ సూచించారు.

అయితే ఈ పిటిషన్ సీజేఐ అభిశంసనకు సంబంధించినది గనుక దీన్ని ఆయన ధర్మాసనం ముందుకు తీసుకెళ్లలేనని కపిల్ సిబల్ తెలిపారు. దీంతో ఈ అంశంపై మంగళవారం నిర్ణయం తీసుకుంటానని జస్టిస్ చలమేశ్వర్ చెప్పారు

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

### పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా

# నేడు నిరసన కార్యక్రమం



విశాఖపట్నం: పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మే 8న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని విశాఖ ప్రజానీకానికి సిపిఎం విశాఖ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్రోలుపై 105శాతం, డీజిల్‌పై 330శాతం పన్నులు పెంచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గినా ఆ తగ్గింపు ప్రజలకు వర్తించకుండా ఎక్సైజ్ సుంకాలను పెంచి ప్రజలను దోపిడీ చేస్తుంది.

బిజెపి, మోడీ పాలనలో అత్యధికంగా లీటరు పెట్రోల్ రూ.80.35లు, డీజిల్ రూ.73 లకు పెరిగాయి. కాంగ్రెస్ పాలనలో పెట్రోలియం ధరలపై పూర్తిగా నియంత్రణ ఎత్తివేశారు. మోడీ సర్కారు ప్రతి రోజూ ఈ ధరలు పెంచుతున్నాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడమంటే రవాణా చార్జీలతో సహా అన్ని ధరలు పెరగడమే. ఆర్టీసి, ఆటో చార్జీలు, లారీ, ట్రాక్టరు ఇతర వాహనాల కిరాయిలు భారీగా పెరిగాయి. దీనితో ఉత్పత్తి వ్యయం, రవాణా చార్జీలు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మోటారు సైకిళ్ళు తదితర వ్యక్తిగత వాహనాలు వినియోగించే వారిపై అదనపు భారం పడి కుటుంబ వ్యయం పెరుగుతుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీ ఇలాగే సాగితే కొద్దిరోజుల్లోనే పెట్రోల్, డీజిల్ లీటరు రూ.100కు చేరుకున్నా ఆశ్చర్యం లేదు. నీతి కబుర్లు చెబుతూ పన్నులు పెంచి ప్రజల జేబులు కొడుతున్న పాలకులకు చెక్ పెట్టాలి. ఈ నాలుగేళ్ళలో పెట్రోల్, డీజిల్‌పై పెంచిన పన్నులు పూర్తిగా తగ్గించాలి. ప్రజల కోరిక మేరకు కనీసం జిఎస్‌టిలో ఉన్న మేరకు 28 శాతానికి పరిమితం చేయాలి. ప్రజలు నిలదీస్తేనే పాలకులు దిగివస్తారు. అందుకే పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపునకు నిరసనగా ఈ నెల 8వ తేదీన జిల్లా వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు సిపిఎం విశాఖ జిల్లా పేర్కొంది.

# అల్లూరింకి ఘన నివాళి

రావికమతం: కొత్తకోటశాఖా గ్రంథాలయంలో సోమవారం అల్లూరి సీతారామరాజు 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయం ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి, విగ్రహదాత కోట గోవింద, సర్పంచ్ నీలవేణి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. గ్రంథాలయాధికారి ఆర్.కన్నబాబు సీతారామరాజు బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన విషయాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి గ్రంథపాలకులు పి.కొండబాబు, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పంపిణీకి సిద్ధంగా గునపాలు

రోలుగుంట: త్వరలో ఉపాధి కూలీలకు గునపాలు పంపిణీ చేయనున్నట్టు ఎన్‌ఆర్‌ఈజిఎస్ ఏపిఒ కె.సూర్యమణి తెలిపారు. స్థానిక ఎన్‌ఆర్‌ఈసిఎల్ కార్యాలయానికి 1292 గునపాలు వచ్చాయి. వీటిని 100 రోజులు పని పూర్తయిన జాబుకార్డుదారులకు పంపిణీ చేస్తారు. దీని కోసం 100 రోజుల పని పూర్తి చేసిన జాబుకార్డుల జాబితాను అందజేయాలని ఆయా గ్రామాల వీఆర్పీలకు సూచించారు. జాబితాలు వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామన్నారు.

# చిరస్మరణీయుడు నెహ్రూ



నర్సీపట్నం: చిరస్మరణీయుడు మోతీలాల్ నెహ్రూ అని నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్, నగర కాంగ్రెస్ కార్యదర్శి కె.గోపాల్‌రెడ్డి అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధులు మోతీలాల్ నెహ్రూ 157 జయంతి సందర్భంగా 31వ వార్డు కాంగ్రెస్ కార్యాలయంలోడ్వాక్రా మహిళలకు స్టీల్ సామగ్రిని గోపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా మోతీలాల్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మోతీలాల్‌నెహ్రూ స్వతంత్ర సమరంలో నిర్వహించిన పాత్ర మరువలేనిదని చెప్పారు. ఆయన అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా రెండు సార్లు పనిచేశారని చెప్పారు. వార్డులో సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యలపై కూడా దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేసి తద్వారా కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవానికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నేతలు బొడ్డ మధుర, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ సెల్‌కు 15 ఫిర్యాదులు

విజయనగరం: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారంప్రజా ఫిర్యాదులపరిష్కార వేదికజిల్లా ఎస్పీజి.పాలరాజు నిర్వహించారు. దీనిలో 15 ఫిర్యాదులు వచ్చాయి. వ్యక్తిగత సమస్యలు,రెవిన్యూ వివాదాలు తదితర అంశాలు న్నాయి. వీటిని సంబంధిత పోలీసు అధికారులలకు పంపించి పరిష్కారానికై ఆదేశించారు.

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి.
AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc., Diploma/B.Tech/10th/Inter
98487 21118
99850 71118

# నైపుణ్యాలను వృద్ధి చేసే దిశగా సీమెన్స్ కేంద్రం

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




ఆంధ్రా యూనివర్శిటీ: విద్యార్థుల్లో అవసరమైన నైపుణ్యాలను వృద్ధిచేసే విధంగా సీమెన్స్ సెంటర్ పనిచేస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఏయూ-ఏపిఎస్‌ఎస్‌డిసి-సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రంపై ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్స్‌కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ 300 కోట్లు విలువైన ఉపకరణాలతో ఏయూలో సీమెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వర్సిటీ పరంగా రూ 5 కోట్లు వెచ్చించి దీనికి తుది రూపం కల్పిస్తున్నామన్నారు. ఏడాదికి 7 వేల మంది విద్యార్థులకు దీని సేవలు అందించడం జరుగుతుందన్నారు.

రాష్ట్రప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్యూనర్ షిప్, ఇన్నోవేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ గంటా సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధి అవకాశాలను సాధించడానికి ఇవెంతో ఉపకరిస్తాయన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వీటిని తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. యూరప్ తరహాలో అత్యుత్తమ నమూనాగా ఈ కేంద్రం నిలుస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలు సైతం దీనిని అమలు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ విద్యార్థులు విద్యకు మరింత విలువను జోడించడం సాధ్యపడుతుందన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలకు రూపం ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందడానికి ఈ కేంద్రం ఉపకరిస్తుందన్నారు.

సదస్సు సమన్వయకర్త ఆచార్య పి.మల్లికార్జున రావు, డాక్టర్ బి.నాగేశ్వర రావు, డాక్టర్ ఎన్.శైలజ తదితరులు ప్రసంగించారు.

# అల్లూరిని నిత్యం స్మరించుకోవాలి

## మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు



నర్సీపట్నం: విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజును నిత్యం స్మరించుకోవాలని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైన్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు(జమీలు) అన్నారు. సోమవారం 95వ అల్లూరి వర్ధంతి సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ అల్లూరి నడియాడిన ఈ ప్రదేశంలో మన ఉండటం మన పూర్వ జన్మ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదే విధంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పెదబుజ్జి ఉన్నారు.

# ఉపాధి కూలీ పోస్టాఫీసుల్లోనే ఇవ్వాలి




నాతవరం: ఉపాధి హామీ కూలీ డబ్బులు పోస్టాఫీసుల్లోనే ఇవ్వాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు. గతంలో ఈ డబ్బులు పోస్టాఫీసుల్లో ఇవ్వడం వల్ల తమకు ఇబ్బంది ఉండేది కాదని, తమ సొంత గ్రామంలోనే డబ్బులు తీసుకునే సౌకర్యం ఉండేదని చెపుతున్నారు. ప్రస్తుతం ఉపాధి కూలీ డబ్బులు బ్యాంకుల్లో ఇస్తున్నారని, దూర ప్రాంతంలో ఉన్న బ్యాంకులకు నీటి కోసం వెళ్లి రావడం వ్యయప్రయాసాలకు గురికావల్సి వస్తోందని వాపోయారు. తీరా అష్టకష్టాలు పడివెళ్లే అకౌంట్‌లో డబ్బులు పడలేదని సదరు సిబ్బంది సమాధానం చెబుతున్నారని మరికొందరు పేర్కొంటున్నారు. గతంలో వారం, వారం కూలీ డబ్బులు ఇచ్చేవారని, ఇప్పుడు నెలకు ఒక్కసారి కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. గత ఏడాది ఉపాధి కూలీ డబ్బులు కూడా ఇవ్వాల్సి ఉందని పలువురు కూలీలు చెపుతుండటం విశేషం. జిల్లా అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీ డబ్బులు పోస్టాఫిసుల్లో చెల్లించేలా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సమ్మర్ కూల్ ఎక్స్‌పో గోడ పత్రిక ఆవిష్కరించిన మావూరి వెంకట రమణ




విశాఖ సిటీ : వీరుమామ వీ-టీం ఈవెంట్స్ నేతృత్వంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ సంయుక్తంగా విశాఖలో మొట్టమొదటి సారిగా సమ్మర్ కూల్ ఎక్స్‌పో మరియు అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 12, 2018 న ప్రత్యేక కార్యక్రమాలు వుడా ఛిల్డ్రన్ ఏరీనాలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమ గోడ పత్రికను మావూరి వెంకట రమణ ఆవిష్కరించారు. మే 12,2018 న ఉదయం 9 గంటలకు సమ్మర్ కూల్ ఎక్స్‌పో, 3 గంటలకు మాథెర్స్ కిట్టి, 5 గంటలకు సలాడ్ కాంటెస్ట్, 5:30 గంటలకు మామ్స్ రాక్ కార్యక్రమాలు ఉంటాయని, 75 ఏళ్ళు దాటిన మాతృమూర్తులకు సన్మాన కార్యక్రమం కలశతో ఉంటుంది అని, అలాగే ఈ కార్యక్రమానికి రేస్ గుర్రం, దూకుడు, జులాయి ఫేమ్ ప్రగతి విచ్చేయనున్నారని, ప్రవేశం ఉచితమని, ఎన్నో స్టాల్స్, వినోద కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్ ఉంటాయని, ముందుగా వచ్చిన 3,000 మందికి ఉచితంగా స్క్రాచ్ కార్డ్స్ ఇచ్చి బహుమతులు అందిస్తామని, కావున ఈ కార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలనీ మరిన్ని వివరాలకు 9000594866 నెంబర్లో సంప్రదించవచ్చని మావూరి వెంకట రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీ-టీం ఈవెంట్స్ సీఈఓ వీరుమామ మరియు మాడ పాల్గొన్నారు.

# ఆదరణతో ప్రతీ బీదవాడికి మేలు

## ఏ.పి. రజక ఫెడరేషన్ ఛైర్మన్ రాజమండ్రి నారాయణ వెల్లడి



శ్రీకాకుళం: ఆదరణ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతీ బీదవాడికి మేలు జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రజక ఫెడరేషన్ ఛైర్మన్ రాజమండ్రి నారాయణ వెల్లడించారు. జిల్లా పర్యటనలో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి వసతిగృహంలో రజకుల సంక్షేమానికి సంబంధించి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రజకుల సంక్షేమం కోసం సంబంధిత కమిటీలతో చర్చించడం జరిగిందని చెప్పారు. చర్చలో రజకుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయమై జిల్లా మంత్రివర్యులు , శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులను కూడా కలిసి రజకుల సమస్యలు గురించి, ఈ నెల 11వ తేదీన స్థానిక యన్.టి.ఆర్.నగరపాలక ఉన్నత పాఠశాల మైదానంలో జరగనున్న ఆదరణ పథకం వస్తు ప్రదర్శనలపై కూడా వివరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం రజక, బి.సి సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తుందన్నారు. అందులో భాగంగా రజకుల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగేళ్లలో ఫెడరేషన్ ద్వారా రూ.200 కోట్ల నిధులను వెచ్చించామన్నారు. ఇదేకాకుండా రజకుల దోభీఖానాల నిర్మాణాలకు ప్రతీ ఏడాది రూ.20 కోట్లు మంజూరుచేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు రజకులకు ఉండే అన్ని సమస్యలను ప్రభుత్వం తరపున పరిష్కరించడం జరిగిందని, ఇంకా ప్రభుత్వపరంగా రజకులకు మరింత మేలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామాత్యులు నారా లోకేశ్ ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖలో ఖాళీగా ఉండే దోభీ పోస్టులను త్వరలో భర్తీచేయమని కోరడం జరిగిందని, ఇందుకు ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో బి.సిలకు, రజకులకు రుణాల మంజూరులో జిల్లా ప్రథమస్థానంలో ఉందని, ఇందుకు కృషిచేసిన అధికారులను ఆయన అభినందించారు. అంతేకాకుండా రాబోయే బడ్జెట్లో బి.సిలకు అధిక మొత్తంలో నిధులను కేటాయించనున్నట్లు ఆయన చెప్పారు. ఆదరణ పథకం క్రింద ప్రభుత్వం నుండి బి.సి.సామాజిక వర్గంలోని ప్రతీ బీదవాడికి న్యాయం చేసేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీచేయడం జరిగిందని, జిల్లా కేంద్రంలో 11న నిర్వహించనున్న కార్యక్రమంలో ఆదరణ పథకం విధివిధానాలు తెలియజేసి ఎంతమందికి రుణాలు మంజూరుచేయగలగుతామనే నిర్ణయానికి వచ్చి నిధులను మంజూరుచేయడం జరుగుతుందని స్పష్టం చేసారు. కావున జిల్లాలోని బి.సి.రజక సోదరులందరూ ఈ పథకాన్ని అందిపుచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేసారు.

ఈ సమావేశంలో బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, జిల్లా రజక సంక్షేమ మండలి అధ్యక్షులు పైడిశెట్టి మోహనరావు, ప్రధాన కార్యదర్శి యు.పాండురంగారావు, సభ్యులు పండూరు సూర్యనారాయణ, సతివాడ ధర్మారావు, రాజేష్, పి.శ్రీనివాసరావు, రామయ్య, యస్.హేమలత తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరిని పాలకులు పట్టించుకోకపోవడం అన్యాయం

## ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరిజనులు




కొయ్యూరు: అల్లూరి సీతారామరాజు నడయాడిన మంప, కొయ్యూరు స్మారక చిహ్నాలను పాలకులు పట్టించుకోకపోవడం అన్యాయమని మంప ఎంపిటిసి బి.శివరామరాజు ఆరోపించారు. సోమవారం అల్లూరి సీతారామరాజు 95వ వర్ధంతిని మంప, కొయ్యూరులో అల్లూరికి నేతలు ఘనంగా నివాళ్లు అర్పించారు. మంప అల్లూరి పార్కులో, రాజేంద్రపాలెం అల్లూరి పార్కులో విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్ అల్లూరి అంటూ నినాదాలు చేశారు. మంప ఎంపిటిసి బి.శివరామరాజు ఆధ్వర్యంలో సుమారు 200 మంది ద్విచక్ర వాహనాలతో రాజేంద్రపాలెం, కాకరపాడు వరకు ర్యాలీ అల్లూరి ఫొటోను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు పోతురాజుబాలయ్య పాల్గని మాట్లాడుతూ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వలన మన గిరిజనులందూ ఏకతాటిపై నడిచి యూనియన్ ఏర్పరచి ఇకపై అల్లూరితో ఉద్యమకారులైన గంటందొర, మల్లుదొర విగ్రహాలు ఏర్పాటు చేసుకొని స్మారక మందిరాలను అభివృద్ధి చేసే విధంగా నడిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంప, కొయ్యూరు, రేవళ్ల యువకులతో పాటు మంప సర్పంచ్ జర్తా రాజుబాబు, జగన్నాధం, సత్తిబాబు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలి

## ఆర్అండ్‌బి మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం : నియోజకవర్గంలో మంజూరైన వివిధ ఇంజనీరింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికార్లను దిశానిర్దేశం చేశారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, గృహ నిర్మాణశాఖల అధికార్లతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తాగునీటిపై సమీక్షిస్తూ ఏ ప్రాంతంలో మరమ్మత్తులనైనా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. నిత్యం క్షేత్ర పర్యటనలు చేస్తూ అవసరమైన ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. పెద్ద చెరువు ట్యాంక్‌బండ్ పనులు, రోడ్డు పనులు, లచ్చాపాత్రుడు పార్కులో స్కేటింగ్ రింగ్, అన్నాక్యాంటీన్, గృహనిర్మాణ పనులపై సమీక్షిస్తూ ఏయే పనులు జరిగాయి, ముందుకు సాగకపోవడానికి గల కారణాలపై ఆరాతీశారు. అధికారులతో సమన్వయం లోపం, అశ్రద్ధ కారణంగానే పనులు మందకొడిగా సాగుతున్నాయన్నారు. మంజూరు జాప్యాన్ని తక్షణం తన దృష్టికి తేవాలన్నారు. వివిధ పనులకు సంబంధించి ప్రణాళికాయుతంగా ముందు చేపట్టవలసిన పనులు, ఎస్టిమేట్లు, శాంక్షన్లు సామగ్రి సేకరణ చేస్తూ ముందుకు సాగాలన్నార. కాంట్రాక్టర్ల ఎంపికలో సామర్ధ్యానికి విలువ ఇవ్వాలని, ఎటువంటి ఒత్తిళ్లను పట్టించుకోరాదన్నారు. స్కేటింగ్ రింగ్ వద్ద ఆధునాతర టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ట్యాంక్‌బండ్‌పై విగ్రహాల మధ్యలో అందమైన తేలికపాటి షాపులు నిర్మించాలన్నారు. అందుబాటులోని వస్తున్న నూనత సాంకేతితను వాడుతూ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ సంపత్‌కుమార్, ఇరిగేషన్ డిఇ చిన్నంనాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ రామస్వామి, ఆర్అండ్‌బి డిఇ వేణుగోపాలరావు, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, గృహనిర్మాణశాఖ డిఇ మున్సిపల్‌శాఖ ఇంజనీరింగ్ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న వైకాపా నేత విజయసాయిరెడ్డి

- కొండవాలు ప్రాంత ప్రజలకు ఇన్ని కష్టాలా?
- ఓటమి భయంతోనే గ్రేటర్ ఎన్నికలు నిర్వహించడం లేదు
- ప్రజా సమస్యలు చూసి చలించిన విజయసాయిరెడ్డి





విశాఖ సిటీ : ప్రతిష్ఠాత్మకమైన విశాఖ మహా నగరం గ్రేటర్ స్థాయి నుంచి స్మార్ట్ సిటీ స్థాయికి ఎదిగిన విశాఖ సిటీ పరిధిలో ప్రజా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైఎస్సార్సీపీ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సంఘీభావ యాత్రలో భాగంగా సోమవారం ఉత్తర నియోజకవర్గ పరిధిలోని 39వ వార్డులో ప్రారంబించి 38, 35, 37, 34, 33, 32, 12, 13, 14, 10 వార్డులో ఈ యాత్ర సాగింది 37వ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు అనూరాధ ఆధ్వర్యంలోని 37వ వార్డులోని కొండవాలు ప్రాంతం మొత్తం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్రను కొనసాగించారు. వార్డు అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు తమ వార్డు పరిధిలోని కొండవాలు ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను, వర్షాకాలంలో కొండవాలు ప్రాంతంలో రాతిబండలు జారిపడడాన్ని విజయసాయి రెడ్డికి నాగు విన్నవించుకున్నారు. ఈ సమస్యలుపై స్పందించిన విజయసాయి రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పేరుతో అధికార ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేస్తోందని, ముఖ్య కూడళ్లలో మొక్కలు నాటి గోడలకు రంగులు వేసినంత మాత్రాన స్మార్ట్ సిటీ అభివృద్ధి చెందదని, స్థానిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారం చేసిన నాడే నగరం అభివృద్ధి చెందు తుందన్నారు. ఓటమి భయంతోనే టిడిపి ప్రభుత్వం గ్రేటర్ ఎన్నికల నిర్వహించకుండా తాత్సారం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఈ స్థానిక సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పిన తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తరువాత వాటిని గాలికి వదిలేసింది అన్నారు. ముఖ్యంగా నగరంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నియంత్రించడానికి ప్రత్యామ్నాయంగా అక్కయ్యపాలెం 80 అడుగుల రహదారిని పూర్తి చేస్తామని చెప్పిన టిడిపి ఏమి చేసిందని ఆయన ప్రశ్నించారు. ఈ రహదారి అవశ్యకత ఎంతో ఉందని దానిని విస్మరించడం వల్ల నగరానికి చాలా నష్టం కలుగుతోందన్నారు. ఈ రహదారికి అవసరమైన చిన్నపాటి అడ్డంకులను పరిష్కరించ లేక పోయిందని టిడిపిని ఆయన ఎద్దేవా చేశారు. తమ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో నగరానికి సంబంధించిన అనేక సమస్యలపై హామీలు ఇస్తారని ఆయన వివరించారు. ప్రజా పంపిణీ శాఖ కిరోసిన్ సరఫరాలను నిలిపేసిందని కిరోసిన్ ఈ సమస్యను పార్లమెంట్ దృష్టికి తీసుకొని వెళ్తానని వారికి తెలిపారు. హాకర్ల సంఘం నాయుకులు వినతిపత్రం అందజేశారు.

ఈ సంఘీభావ యాత్రలో నెల్లూరు శాసనసభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, పార్టీ నగర అధ్యక్షుడు డాక్టర్ మళ్ళ విజయ ప్రసాద్, తైనాల విజయకుమార్, గుడివాడ అమర్ నాథ్, నియోజకవర్గం సమన్వయకర్తలు సనపల చంద్ర మౌళి, ఉషా కిరణ్, సత్తి రామకృష్ణా రెడ్డి, సిఇసి సభ్యులు కంపా హనోక్, శ్రీకాంత్ రాజు, అదనపు కార్యదర్శులు దివాకర్, రవిరెడ్డి, వాసు గౌడ్, రామన్న పాత్రుడు, బర్కత్ ఆలీ, కొండా రాజీవ్, పీతల మూర్తి యాదవ్, ఆళ్ళ శివ గణేష్, బొడ్డు ఎర్రి నాయుడు, సతీష్, పైడి రమణ, దుప్పలపూడి శ్రీనివాస్, బాబా, ముత్యం సూర్యా రావు, సారిపల్లి గోవింద్, పాలమరశెట్టి గోపీ, గణేష్, కాండ్రేగుల శివ అప్పారావు, పద్మ, మరియు అధికసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



37వ వార్డులో చిరంజీవి హైందవి కార్తీక ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి . చిత్రంలో హైందవి కార్తీక తల్లిదండ్రులు బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు), అనూరాధ.

## ఆఫ్ఘనిస్తాన్ టెస్టుకు కెప్టెన్‌గా రహానే!

న్యూఢిల్లీ: అఫ్ఘానిస్థాన్‌తో జూన్‌లో జరగబోయే టెస్ట్ మ్యాచ్‌కు టీమిండియా సారథిగా అజింక్య రహానే వ్యవహరించే అవకాశం ఉంది. ప్రస్తుతం వైస్ కెప్టెన్‌గా ఉన్న రహానే సారథ్యంలో టీమిండియా జూన్ 14న బెంగళూరులో జరిగే టెస్ట్ మ్యాచ్‌లో అఫ్ఘనిస్తాన్‌తో తలపడనుంది. కోహ్లీకి కౌంటీ క్రికెట్‌లో ఆడేందుకు వెళ్లనుండటంతో రహానేకు సారథ్య బాధ్యతలను అప్పగించనున్నారట.

టెస్ట్ మ్యాచ్ ఫార్మెట్లో రహానే కెప్టెన్‌గా వ్యవహరించడం ఇది రెండోసారి. గతేడాది ధర్మశాలలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్‌లోనూ రహానేనే సారథిగా వ్యవహరించాడు. భుజం గాయం కారణంగా కోహ్లీ ఈ మ్యాచ్‌కు దూరం అయ్యాడు. దీంతో టీమిండియా కెప్టెన్‌గా రహానేకు బాధ్యతలు అప్పగించారు. ఉత్కంఠభరితంగా సారిన ఆ పోరులో భారత జట్టు ఘన విజయం సాధించింది. విజయంతో జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపిన రహానే ఇప్పుడు కూడా అఫ్గాన్తో జరిగే టెస్టులో భారత్‌కు విజయాన్ని అందిస్తాడనే నమ్మకంతో అతని కెప్టెన్ పగ్గాలు అందించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో అజింక్య రహానే రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఆడుతున్నాడు.

## సివిల్స్ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందే : యూపీఎస్సీ స్పష్టీకరణ

దిల్లీ: ఈ ఏడాది జరగబోయే సివిల్స్ ప్రిలిమ్స్‌కు సంబంధించి స్వల్ప మార్పులు చేసింది యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ). ఈ సారి అభ్యర్థులకు హాల్‌టికెట్లు ఇంటికి పంపబోమని.. ఎవరికి వారు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్‌అవుట్‌లు తెచ్చుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు యూపీఎస్సీ ఓ ప్రకటన జారీ చేసింది.

సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఇ-అడ్మిట్ కార్డులను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ ప్రింట్‌అవుట్‌లు తీసుకుని పరీక్షకు రావాలి. ఇ-అడ్మిట్ కార్డులను www.upsc.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతాం అని యూపీఎస్సీ తెలిపింది. ఒకవేళ ఇ-అడ్మిట్ కార్డులో అభ్యర్థి ఫొటో సరిగ్గా కనబడకపోయినా, లేదా ఫొటో లేకపోయినా సదరు అభ్యర్థి రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలను వెంట తెచ్చుకోవాలని స్పష్టం చేసింది. వీటితో పాటు ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, ఓటర్ ఐడీ తదితర ఐడెంటిటీ ప్రూఫ్‌లను తీసుకురావాలని తెలిపింది.

వీటితో పాటు పరీక్ష నిబంధనలను కూడా తెలిపింది. జూన్ 3న సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుంది.

## ఆడపిల్లల రక్షణతోనే ఆరోగ్యకర సమాజం

### రవాణా శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం : ఆడపిల్లల రక్షణతోనే ఆరోగ్యకర సమాజం ఆవిర్భవించనున్నదని రాష్ట్ర రవాణా, బి.సి. సంక్షేమ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సోమవారం ఆడబిడ్డకు రక్షణగా కదులుదాం అనే కార్యక్రమంపై స్థానిక ఎన్.టి.ఆర్. నగరపాలక సంస్థ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మంత్రి ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇటీవల బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి ముఖ్యమంత్రి ర్యాలీల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అన్ని జిల్లా, మండల కేంద్రాలలోను ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. ఆడపిల్ల ఈ సృష్టికి మూలమని, గర్భస్థ శిశువులను విచ్ఛిన్నం చేయడం, ఆడపిల్లలపై వివక్షత చూపడం చాలా హేయమైన దుశ్చర్యలని ఆవేదన వ్యక్తం చేసారు. పసిపిల్లలపై అఘాయిత్యాలు, అత్యాచారాల వంటి ప్రమాదకర సంఘటనలకు కఠిన శిక్షలు వున్నాయని వివరించారు. వీటిని సక్రమంగా అమలు పరచి నేరం చేయడానికి భయం కలిగే పరిస్థితులను కల్పించాలన్నారు. తల్లితండ్రులు పిల్లల సంరక్షణలో బాధ్యత తీసుకోవాలన్నారు. పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, మైనర్ బాలికలపై జరిగిన సంఘటనలు పునరావృత్తం కారాదన్నారు. స్త్రీలను దేవతామూర్తులుగా ఆరాధించే సంస్కృతి నుంచి ఇటువంటి నీచ సంస్కృతికి దిగజారడం చారా బాధాకరమన్నారు. పురుషుల కన్నా స్త్రీలు అన్ని రంగాలలో ముందుంటున్నారని చెప్పారు. చిన్నతనం నుండి ఆడపిల్లలకు ధైర్యాన్ని నేర్పించి న్యూనతా భావాన్ని పోగొట్టాలని తెలిపారు. ఆడపిల్లలకు సమున్నత స్థానం కల్పించి సమాన భావన కల్పించాల్సిన బాధ్యత మనందరిపైనా వున్నదన్నారు. మనందరం కలసికట్టుగా పోరాడి ఆదర్శవంతమైన జిల్లాగా రూపొందించాలన్నా. శాసన సభ్యురాలు గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ, సమాజంలో మార్పుకు కుటుంబమే పునాది అని, కుటుంబ నేపథ్యంలోనే పర్యవేక్షణ వుండాలని, పిల్లలను ఎల్లప్పుడూ గమనిస్తూ వుండాలని చెప్పారు. చిన్న వయసునుండి ఆడపిల్లకు తమ రక్షణకు సంబంధించిన వివరాలను ప్రతీ పాఠశాలలోను అవగాహన కలిగించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరు కె.ధనంజయరెడ్డి మాట్లాడుతూ, చట్టాలు ఎన్ని వచ్చినా, ప్రజలలో మార్పు వచ్చిన నాడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలను బాగా చదివించి వారికి ఆర్థిక స్వావలంబన కలిగించాలన్నారు. బాల్య వివాహాలు, గృహహింస, రక్తహీనతపై అవగాహన కలిగించాలన్నారు.ఈ కార్యక్రమానికి జాయంట్ కలెక్టరు కె.వి.ఎన్. చక్రధరబాబు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎస్. తిరుపతిరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు డా.జి.సి.కిశోర్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనరు శ్రీరాములు నాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారి బి.దయానిధి, జబర్ కో-అర్డినేటర్ డా.మెండప్రవీణ్, మెప్మా పీ.డీ. రోజారాణి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సత్యప్రభ, మంత్రివెంకట స్వామి ఇతర జిల్లా అధికారులు, మహిళా సభ్యులు తదితరులు హాజరైనారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com

# రిటార్డ్ ఉద్యోగులకు బీమా పథకం ప్రారంభం



యానాం : వివిధ శాఖలలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఆరోగ్యబీమా పథకాన్ని పుదుచ్చేరి ఆరోగ్యశాక మంత్రి మల్లాడి క్రిష్ణారావు ప్రారంభించారు. సోమవారం ఉదయం స్థానిక సర్వశిక్షాభియానం సమావేశపు హాలులో వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటుచేసిన రిటార్డ్డు ఉద్యోగులకు ఆరోగ్యబీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. పుదుచ్చేరి వ్యాప్తంగా 28 వేల మంది రిటార్డ్డు ఉద్యోగులకు అన్‌లైన్‌లో నమోదుచేసుకున్న 5800 మందికి 2800 కార్పొరేట్ ఆసుపత్రిలలో వైద్యం చేయించుకునే విధంగా ఏడాదికి సుమారు రూ. 4 లక్షలు నిధులు ప్రభుత్వం కేటాయించినట్లు దీనిని ఉద్యోగులు సద్వినియోగంచేసుకోనే అవకాశం కలుగుతుంది ఎవరైనా రిటార్డ్డు ఉద్యోగి మృతి చెందితే ఆ కుటుంబానికి రూ. 50,000 పరిహారం అందనున్నది. ఈ సభలో మంత్రి మల్లాడి మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో అనేక ఏళ్ళ తరబడి ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులు నిర్వహించి విరమణచేసిన తరవాత ఏ రాష్ట్ర ప్రభుత్వం కల్పించని ఆరోగ్య బీమా పథకాన్ని పుదుచ్చేరి వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. ఈ పథకాన్ని రిటార్డ్డు ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ రాష్ట్రంలోనేనా ఆన్‌లైన్ ద్వారా నచ్చిన కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవచ్చన్నారు. ఈ పథకం అమలకు పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి నారాయణసామి కృషివలనే సాధ్యం అయిందన్నారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి కాంగ్రెస్ అమలుచేస్తున్న పథకాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. కిరణ్‌బేడీని ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ప్రజలు తిరస్కరించారని అటువంటి వారిని గవర్నర్‌లుగా నియమించడంవలన ప్రజల యొక్క సంక్షేమం తెలియదన్నారు. సేవ చేసే వారికే ప్రజలు పట్టంకడతారని సేవచేయలేని వారు గవర్నర్‌లుగా వచ్చినా ప్రజలకు ఉపయోగంలేదన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుబ్రమణ్యేశ్వరరావు, వైద్యఆరోగ్య శాఖ డిడి ఎంవివిఎస్ ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ జి గౌరీసరోజ, విద్యాశాఖ అధికారి, రిటార్డ్డు ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె. సూర్యనారాయణమూర్తి, రిటార్డ్డు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరిలో ఆడబిడ్డకు రక్షణగా కదులుదాం... ర్యాలీ




అనంతగిరి: సోమవారం మండలకేంద్రం అనంతగిరిలో ఆడబిడ్డకు రక్షగా కదులుదాం అంటూ ర్యాలీ మానవహారం ఏర్పాటు చేసి ఉద్యోగులు ప్రతిజ్ఞ చేసారు. అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యన్. రమేష్ రామన్ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వ ఆధేశాలు మేరకు ఈప్రతిజ్ఞ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని సమాజంలో స్త్రీలకు ప్రత్యేక గౌరవం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అత్యాచారాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని, సమాజంలో అందరితో స్నేహభావంతో మెలగాలని అన్నారు. అలాగే మండల విద్యా శాఖాధికారి యల్ బి వెంకటరావు మాట్లాడుతూ మండలస్థాయి ఉద్యోగులతో ఆడబిడ్డకు రక్షణగా ఉందాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమ ములో మండలంలోని అన్ని శాఖల ఉద్యోగులు అనంతగిరి ఎమ్పిటీసీ దీసరి గంగరాజు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విదేశీ విద్య ఆదరణ పథకం క్రింద లబ్ధిదారునికి రూ. 5 లక్షల చెక్




సింహాచలం: 72 వ వార్డు పరిధి పైడితల్లమ్మ గుడి ప్రాంతానికి చెందిన సిరిపురపు గౌరీశ్వరరావు ఇంటర్ బై పీసీ లో 90 పెర్సెంట్ మార్కులతో ఉత్తీర్ణత చెందగా తదుపరిచదువు ఎం బి బి ఎస్ ఉక్రెయిన్ దేశం వెళ్లి చదవటానికి అవసరమగు నగదును బి సీ వెల్ఫేర్ కార్పొరేషన్ నుండి ఎన్టీఆర్ విదేశి విద్య ఆదరణ పథకం క్రింద 10 లక్షల రూపాయలను మంజూరుచేయగా మొదట విడతగా 5 లక్షల రూపాయల చెక్‌ను మంత్రివర్యులు గంటా శ్రీనివసరావు, దక్షిణ ఎం ఎల్ ఏ వాసుపల్లి గణేష్ కుమార్ మరియు టిడిపి నాయకుడు కో ఆపరేటివ్ బ్యాంకు ప్రెశిడెంట్ కర్రి స్వామి లబ్ధిధారుని కుటుంబానికి అందజేశారు కర్రి స్వామి మాట్లడుతూ లబ్దిదారునికి ఎన్టీఆర్ విదేశి విద్య ఆదరణ పథకం మొదట విడత క్రింద రూ. 5 లక్షలు అందాయని రెండవ విడతగా మరో రూ. 5 లక్షలు అందజేస్తామని ఒకప్పుడు వెనకబడిన వారు పేదవాడు విదేశి విద్య అభ్యసించాలంటే ఒక కలగా మాత్రమే ఉండేది రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా అనేక పేద విద్యార్థుల కల నెరవేరుతుందని ఈ పథకం లబ్దిదారునికి త్వరితగతిన చేకూరేలా సహకారం అందించిన మంత్రివర్యులు గంటా శ్రీనివాసు భీమిలి నియోజకవర్గ ఇంచార్జి విజయబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి తల్లి తండ్రులు మాట్లడుతూ ఈ పథకం ద్వారా చదువుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమములో కోపెరేటివ్ బ్యాంక్ డైరెక్టరు గంట్ల కిరణ్ గుసి డి శంకరరావు జన్మభూమి కమిటీ సభ్యులు నర్వాల అప్పరావు ఇతరనాయకులు పాల్గొన్నారు

# మృతిని కుటుంబానికి పరామర్శ



యానాం: సీనియర్ రైతు నాయకుడు, వ్యాపారవేత్త ముదునూరి భద్రిరాజు అకాల మృతిపుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మాల్లాడి పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సోమవారం ఉదయం వెదురలంకలోని మృతుడు బద్రిరాజు కుమారులను, కుటుంబసభ్యులను కలిసి జరిగిన ఘటనపై వివరాలు అడిగి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. తాను వ్యాపారం చేసేటప్పుడు, రాజకీయల్లోకి ప్రవేశించినప్పుడు తన ఉన్నతికి ఎనలేని కృషిచేసిన భద్రి రాజు తనకు మార్గదర్శకుడని ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తంచేశారు. సొంత కుమారుడులా తనకు ఎన్నో సూచనలు, సలహాలు ఇస్తు ఆర్థికంగా సహాయం చేసి తాను ఈ స్థితికి రావడానికి మార్గదర్శకుడు అయ్యాడన్నారు. అయన ఆత్మకు శాంతిచేకూరాలని, కుటుంబ సభ్యులకు తన సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. సూర్యనారాయణరాజు, ఎం. కాశీరాజు, రాముురాజు, పలువురునాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా పేలి బాలుడు మృతి

పెద్దాపురం : పాత బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక చిన్నారి మృతిచెందగ మరొక చిన్నారికి తీవ్ర గాయాలు అయియాయి. పట్టణ శివారు జి.రాగంపేట సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన ఈ దుర్గటనలో పోలీసులు, స్థానికులు వివరాల ప్రకారం చక్రరావు (5), అతని అక్క శ్రావణి(7)లు పాత బాణాసంచా తయారీ కేంద్రంలో ఆడుకుంటుండగా సమీపంలోగల చెత్తను అగ్గిపుల్ల సహాయంతో నిప్పుపెట్టడంతో ఒక్కసారిగా బాణాసంచా కేంద్రంలో నిల్వ ఉన్న పాత బాణాసంచా సామగ్రి అంటుకొని నిప్పురవ్వలు ఎగసి పడడంతో పిల్లలు క్రిందపడిపోయి తీవ్రంగా గాయపడి మృతిచెందారు. గాయపడిన వారికి కాకినాడ జిజిహెచ్ తరలించి చికిత్స అందించారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలాన్ని ఎస్పీ విశాల గున్ని, ఆర్డీవో విశ్వేశ్వరరావు పరిశీలించారు. బాధితులకు హెూంమంత్రి చినరాజప్ప సానుభూతిని తెలిపారు. సిఐ వైఆర్‌కె శ్రీనివాసరావు, ఎస్ఐ కృష్ణభగవాన్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తుచేస్తున్నారు.

# ఆంధ్ర చైతన్య పార్టీ మరియు జ్యూట్ కార్మికుల ఆద్వర్యంలో జే ఏ సి ఏర్పాటు

భీమునిపట్నం: భీమిలి జోన్ తగరపువలస బంతాట మైదానంలో ఆంధ్ర చైతన్య పార్టీ నాయుకులు చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికులు సుమారు వందమంది కలిసి జే ఏ సి ని ఏర్పాటు చేశారు దీనిలో గ్రామానికి ఇద్దరు చొప్పున సభ్యులును ఎంపిక చేశారు. ఇందులో రెండు డిమాండ్‌లను తీర్మానించారు. ఒకటి మిల్లు కార్మికులకు నష్ట పరిహారం యిచ్చి బకాయులను వెంటనే చెల్లించాలని. రెండు మిల్లును సమర్దవంతంగా నడప గలిగేవారికీ గాని కొత్త పరిశ్రమ సమర్ధవంతంగా నిడిపేవారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రెండు డిమాండ్‌లను మంత్రి గంటా శ్రీనివాసరావు మూడు నెలలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి మంత్రి, యాజమాన్యం చూడవలసి వస్తోందని. జే ఏ సి సభ్యులు హెచ్చరించారు. ఇందులో ఆంధ్ర చైతన్య పార్టీ అద్యక్షులు కె.రామానాయుడు, చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికులు, నాగోతి అప్పలరాజు, చిల్లా.వెంకట రెడ్డి , జీరు.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి లో కరాటే సమ్మర్ కోచింగ్ ప్రారంభం

భీమునిపట్నం: స్థానిక కేంబ్రిడ్జ్ స్కూల్‌లో కరాటే సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం మైనది. ఈ నెల 31వరకు ఈ సమ్మర్ క్యాంపు కోచింగ్ ఉంటుందని కోచ్ మొగడ.వెంకట రమణ యాదవ్ తెలిపారు. కరాటే కోచింగ్‌కు సుమారు ఇరవైమంది పిల్లల శిక్షణ ఇస్తున్నారు . వీరికి రోజు ఉదయం పాలు, బిస్కెట్స్, గుడ్డులు ఆదిత్యా ఫిజియోథెరి పీస్ట్ ముమ్మడి శెట్టి ఆదిత్యా అందజేస్తునారు.

# ప్రత్యేక హోదాకై అనంతగిరిలో వీఆర్వోల ఆధ్వర్యంలో నిరసన



అనంతగిరి: సోమవారం ఆంధ్రప్రధేశ్‌కు ప్రత్యేక హోధా ఇవ్వాలని ప్రత్యేక డిమాండుతో మండలకేంద్రం అనంతగిరిలో వీఆర్వోలు ఆద్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమము చేపట్టారు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అధికారుల పిలుపు మేరకు 07/5/18నుంచి 09/5/18 వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని మండల వీఆర్వోల సంఘం అధ్యక్షులు పఠాసి శంకర్రావు అన్నారు. అలాగే వీఆర్వోలు సీనియారిటీని బట్టి పధోన్నుతులు కల్పించాలని ఆయన ప్రత్యేక డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో 24 పంచాయతీలలో పనిచేస్తున్న వీఆర్వోలు మండల ఆర్వోల సంఘం కార్యదర్శి మహీధర జయంతి రాజేశ్వరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

భీమునిపట్నం: తరుచూ దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భీమిలి క్రైం ఎస్. ఐ కాంతారావు, లాఅండ్ ఆర్డర్ ఎస్. ఐ వాసునాయుడు, శ్రీనివాస్, శ్రీనులు తెలిపారు. తగరపువలస, చిట్టివలస, సంగివలసలో ఉన్న కళ్యాణ కృష్ణ అపార్ట్ మెంట్ వాసులతో దొంగతనం పై అవగాహనా సదస్సు నిర్వహించారు.

# పర్యాటక అభివృద్ధి పనుల పరిశీలన



యానాం : ఐలాండ్‌లో జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పరిశీలించారు. సోమవారం ఉదయం గౌతమీ గోదావరి మధ్యలో గల ఐలాండ్ నెంబర్ 5లో సుమారు 9.5 కోట్ల వ్యయంతో జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. సుమారు రెండు కిలోమీటర్లు గ్రానైట్ వాక్‌వే పనులను, బొంబాయి హౌసెస్ పనులు పరిశీలించారు. బొంబాయా హౌసెస్ పనులను శరవేగంగా పూర్తిచేయాలని, ప్రభుత్వం ఇచ్చిన కాలవ్యవధికి ముందే పూర్తిచేసేలా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజాపనుల శాఖ ఇఇ రాందాసు, జెఇ, కాంట్రుక్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరము



అన్నవరం/తొండంగి : తొండంగి మండలం తొండంగి హైస్కూలు ప్రాగణంలో మండల టీడీపీ అధ్యక్షులు అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ యడ్ల బేతాళుడు(రాజా) జన్మదినాన్ని పురస్కరించుకుని తన తండ్రి పేరుపై ఏర్పాటు చేసిన యడ్ల జగ్గారావు మెమోరియల్ ట్రస్ట్ పి.అగ్రహారం వారి ఆధ్వర్యంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి - కాకినాడ వారి నిర్వాహణలో ఉచిత కంటి వైద్య శిబిరంలో 600 మంది ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అందులో భాగంగా 68 మందికి కంటి ఆపరేషన్ చేయడానికి వైద్యులు నిర్ణయించారు. ఈ సంద ర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు యడ్ల.బేతాళుడు (రాజా) మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో తన తండ్రి యడ్ల.జగ్గారావు స్మారక ట్రస్ట్ ఏర్పాటు చేసి ఈ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నరహరశెట్టి. సూర్య ప్రకాష్, జ్యోతుల.కాశి, చీకట్ల.చక్రరావు, కామిరెడ్డి. సింహాద్రి, మురారిశెట్టి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామ రాజుకు ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు



విశాఖపట్నం: మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు 94 వ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ, విశాఖపట్నం సిటీ ఆధ్వర్యంలో సోమవారం బీచ్ రోడ్ లోని పామ్ బీచ్ దగ్గర ఉన్న అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి బీజేపీ నగర ఉపాధ్యక్షులు, జిల్లా విజిలెన్సు కమిటీ సభ్యులైన ఎన్ దుర్గ రాజు , నగర ప్రధాన కార్యదర్సులు యూ అప్పల కొండ యాదవ్ , ఏ కేశవకాంత్ పూల దండలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులూ మన్యం వీరుడి త్యాగాన్ని, అయన చేసిన పోరాటాలను గుర్తు చేసారు. అలాగే గిరిజనుల అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు తీసుకు వచ్చిన వివిధ పధకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట నాయకులూ ఓ ఆల్బర్ట్, నగర కార్యదర్శి బి రవికుమార్, బీజేపీ వీధి వర్తకుల సెల్ కన్వీనర్ తిరుపతి రావు, డివిజన్ అధ్యక్షులు సాయి కృష్ణ, కే బాబురావు, ఇతర నాయకులూ, కార్యకర్తలు పాల్గున్నారు.

# ఆడబిడ్డకు రక్షణగా కదులుదాం




భీమునిపట్నం: చిన్నపిల్లలు, మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఆడబిడ్డకు రక్షగా కదులుదాం అన్న నినాదానంతో అన్ని ప్రభుత్వ కార్యాలయ అధికారులు టిడిపి.నాయుకులు భీమిలి మండల పరిషత్ కార్యాలయం నుండి బీచ్ రోడ్ మీదుగా ర్యాలీగా వెళ్లి గంటస్తంభం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి యరబాల కృష్ణ వేణి మాట్లాడుతూ ఇటీవల చిన్నపిల్లలు, మహిళలపై దాడులు పెరిగి పోయాయనీ మహిళలకు రక్షణ కరువైనదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ విజయ్ బాబు, తహసీల్దార్ గంగాధర్, ఎమ్డీవో హరి ప్రసాద్, ఎంఈవో, ఇతర అధికారులు, టిడిపి.నాయుకులు అనిల్ ప్రసాద్. భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, గాడు సన్యాసినాయ్డు, గిడుతూరి శ్రీనివాస్, పి.యోగి ,కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.